Reg No 45 Estd 1925
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 8 సంచిక: 273
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: ఆదివారం
13-11-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

# గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

నిజాం స్వంతఆస్తి విక్రయం

ఔరంగాబాద్, నవంబర్ 12 ముస్లింలకు పవిత్రమైన చారిత్రక వస్తువులుగల రాజప్రముఖ్ నిజాం స్వంతఆస్తి యిప్పుడు విక్రయానికి సిద్ధంగాఉన్నట్లు తెలుస్తున్నది

ఈ ఆస్తిలో భూములు, తోటలు, భవంతి, మొదటి ఆసఫ్‌జా సింహాసనం మత సంబంధమైన ప్రాముఖ్యతగల ప్రదేశాలు చేరి వున్నవి నిజాం ప్రతినిధి ఇటీవల ఔరంగాబాద్‌వెళ్ళి ఈ స్వంత ఆస్తి విక్రయంనిమిత్తం కొందరు వ్యాపారస్తుల్ని కలిశారు

(ఎ ఎన్ ఎస్)

# తెలంగాణరాష్ట్రాన్ని కోరుతూ విద్యార్థులబ్రహ్మాండమైనఊరేగింపు

## ప్రత్యేక తెలంగాణమే విద్యార్థుల అభిమతమని పేర్కొంటూ బహిరంగసభలో తీర్మానం

## దేశం గొప్ప పనులు చేస్తుంటే చూడాలని నా వాంఛ

### అమృతసర్ బహిరంగ సభలో భారత ప్రధాని నెహ్రూ అభిభాషణ



అమృతసర్, నవం 12

"అన్ని రాష్ట్రాలతోను నాకు రాదాత్మ్యముంది నేనెక్కడికెళ్ళినా అంతే రాష్ట్రీయ సంకుచితత్వం ఒక శాపాఘాతం వంటిది మా పూర్వులు కాశ్మీర్‌కు చెందినవారు నేను పుట్టినది అలహాబాద్‌లో, మా తల్లిగారు పుట్టిన చోటు లాహోరు అందువల్ల నా మీద కొంత పంజాబి ప్రభావం ఉంది" అని భారత ప్రధాని పండిత నెహ్రూ అన్నఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు నాకు అన్ని రాష్ట్రాలతోనూ సంబంధముంది ఒక విధంగా చూసుకుంటే ఏరాష్ట్రంతోనూసంబంధంలేదు' అని నెహ్రూ పేర్కొన్నారు

పంజాబీయులు, ఇతర సోదర దేశస్థులుముందు కానూ భారతీయులమనీ తర్వాత ఒకే కుటుంబానికి చెందినవారమనీ ఎంచుకోవలసిందనీ

భాషా వివాదాలు

ప్రధాని నెహ్రూ తన బహిరంగోపన్యాసంలో ఇలా తెలిపారు

'భాషనుగూర్చిన వివాదాలు కూడవు అనవసరం కూడాను రాజ్యాంగంలో గుర్తింపబడిన భాషలన్నీ జాతీయభాషలే అధికార వ్యవహారాలకు మాత్రం హిందీని ఎన్నుకున్నాం ప్రతిభాష మరో భాషకు అనుబంధంగా అభివృద్ధి చెందాలి కాని, ఒక భాష అభివృద్ధిని నిరోధించి మరో భాష అభివృద్ధికి రావడమునేది ఉండదు గతజనాభా లెక్కల్లో పంజాబ్‌లోని కొందరు తాము పంజాబీ మాట్లాడే వారైఉండి కూడా తాము పంజాబీవారము కామని చెప్పారు ఇది ఆశ్చర్యకర విషయం ప్రతిభాషాఅభివృద్ధిచెందాలని ప్రభుత్వం భావిస్తున్నది ఇందుకే సాహిత్య ఎకాడమీ స్థాపన జరిగింది

మత సమస్య

భాషవలెనే ఎవరిమతం వారికి ప్రియమైనది మరొకరి మతాన్ని గౌరవించడమంటే తన మతాన్ని తాను గౌరవించుకోడమే మరొకరి మతాన్ని ఎన్నడూ వ్యతిరేకించరాదు ఇది మనం చరిత్రనుండి నేర్చుకున్న పాఠం అందువల్ల మతాలను గురించిన భీరువులేకైనా భారతీయులైనవికావని నా అభిప్రాయం ఇండియాలో హిందువులు, ముస్లింలు క్రిశ్చియన్లు, సిక్కులు తదితరులు అనేకులున్నారు మనమంతా కొట్టుకొని దేశాన్ని కుక్కలు చింపిన విస్తరి చేస్తున్నామా లేక ఐక్యతతో దేశ నిర్మాణానికై కృషిచేస్తున్నామా అన్న విషయంపైనే ఇతరులు మనల్ని గౌరవిస్తారు ఇది మనకు అగ్నిపరీక్షా సమయం మన దేశంపెద్దది పెద్దదేశాలకు పెద్ద ప్రమాదాలుంటాయి బ్రిటిష్వారు హిందువులకు, ముస్లిములకు మధ్యస్పర్థలు తెచ్చిపెట్టారు సిక్కులు పాకిస్థాన్ నిర్మాణాన్ని అనుకూలించేందుకు ఎంతో ఒత్తిడి జరుపబడింది వారికి ముస్లిం లీగ్ ఎన్నో ఆశలు చూపింది కాంగ్రెస్ మాత్రం దేశాన్ని ఐకమత్యంతో ఉంచాలని కోరింది కాని ఈ కోర్కె ఫలించలేదు అందువల్లదేశమంత ఒక్కటి అనే భావంతో ప్రవర్తించకపోతే మనం మన దేశాన్ని నిలబెట్టుకోజాలము

నా జీవితాశ

నేను జీవించిఉండే కొద్ది కాలంలోను భారతదేశం ఉజ్జ్వల భవిష్యత్తును చూరగొనడాన్ని కళ్లారా చూడాలని వాంఛిస్తున్నాను ఆ ఆశలోనే నా జీవితం అణువణువునా నిండి ఉంది ఎక్కడ ఎప్పుడు ప్రజలనుకలిసినా వారిలో నన్నుఐక్యం చేసుకుంటాను నాకు సాధ్యమైనంత వేగంతో పురోగమించాలనిఉంది ఇండియా పెద్దపెద్దపనులు నిర్వహిస్తుంటేచూడాలనిఉంది (బాష్పాలు)'

షహీద్ నగర్ సందర్శన

ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడికి నాల్గుమైళ్ళ దూరానగల కాంగ్రెస్ మహోన్నత భాస్థలి షహీద్‌నగర్‌సందర్శించారు రాష్ట్రఆహ్వాన సంఘంఅధ్యక్ష కార్యదర్శులతో మహాసభ ఏర్పాట్లను గూర్చి చర్చించారు నెహ్రూ అమృతసర్ ఆగమనానికి గౌరవ చిహ్నంగా కాంగ్రెస్ మహాసభ నిమిత్తం లాల్ సైన్‌దాస్ రు 1150, శ్రీ దివాన్ మోరీ రు 100000లు విరాళాలుగా ఇచ్చారు

భాల్సా కళాశాలలో విద్యార్థులు ప్రధాని నెహ్రూకు గౌరవ వందనం సమర్పించారు

ప్రధాని నెహ్రూ జలియన్‌వాలా బాగ్‌నుకూడా సందర్శించారు

(యు ఐ ఐ)

హైదరాబాద్ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన ఒక సాంస్కృతిక కార్యక్రమం ప్రధాని నెహ్రూజన్మదినోత్సవమైన నవంబరు 14నాడు సాయింత్రం రెడ్‌హిల్స్‌లో ఏర్పాటుచేయబడింది

## విశాలాంధ్రమే ఏర్పడాలట

### అల్ప సంఖ్యాకుల తీర్మానాలు

హైదరాబాద్, నవం 12

భాషా ప్రయుక్త అల్పసంఖ్యాకులు నేడు రాజా ప్రతాపగిరీకోరిలో సమావేశమై భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన న్యాయసమ్మతమని, ప్రజాస్వామ్యమని పేర్కొంటూ ఒక తీర్మానంచేశారు

సత్వర విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతూ తమమతం, సంస్కృతి, జీవనోపాధులకు తగిన రక్షణను ఇవ్వాలని ఈ తీర్మానం అభ్యర్థిస్తున్నది ఈ రక్షణల్ని రాష్ట్రాల పునర్నిర్మాణ చట్టంలోనే పేర్కొనాలని వారు కోరారు

ఈ సమావేశానికి మాజీ డి పి ఐ శ్రీ ఫజ్లుర్‌రహమాన్ అధ్యక్షత వహించారు డా॥ నాజిర్‌యార్ జంగ్, డా॥ కె ఎన్ వాంఛూ, వి డి దేశ్‌పాండే, మఖ్దూంమొహియొద్దీన్, మాధవరావు అన్వారీ, అబీద్‌అలీఖాన్ ప్రభృతులు హాజరయినారు

హరిభవన్‌లో సమావేశం

భాషాప్రయుక్తి అల్పసంఖ్యాకుల మరొక సమావేశం నేడు చార్‌కమాన్‌లోని హరిభవన్‌లో జరిగింది. పండిట్ నరేంద్రజీ ఎం-ఎల్-ఏ అధ్యక్షత వహించారు విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతూ తీర్మానించారు మైనారిటీలకు తగు రక్షణలు కల్పించాలని ఈ తీర్మానం అభ్యర్థిస్తున్నది శ్రీ ధరణీధరసంఘి, ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్‌కూడ హాజరైనారు.

శ్రీ కొండాలక్ష్మణ్, ఎం ఎల్ ఏ ఢిల్లీలో సత్వరం విశాలాంధ్ర ఏర్పడాలని కాంగ్రెసు హైకమాండ్‌కు విన్నవించి తిరిగి వచ్చారు కాంగ్రెసు హైకమాండ్ సలహాను పాటించాలని ఆయన తెలంగాణ రాష్ట్రీవాదులకు విజ్ఞప్తి చేస్తున్నారు

ఆదిలాబాద్ నగరమునిసిపాలిటీ నిన్న హైదరాబాద్ రాజధానిగా సత్వర విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతూ తీర్మానించినది

నగర మునిసిపాలిటీ అధ్యక్షుడు డా॥ ఆర్. ఎ బొల్లన్వార్ మున్సిపల్ కౌన్సిలర్ డా॥ ఎస్ ఎల్. వైద్య, ఫ్లీడర్ శ్రీ రాజేశ్వరరావు దేశ్‌పాండే, విశ్వనాథరావు దేశ్‌పాండే, బాజిశంకర్‌రావు, ఎం ఎల్ ఏ రామకిషన్‌శాస్త్రి ఒక ప్రకటనలో సత్వర విశాలాంధ్రనిర్మాణం జరగాలన్నారు

ఐ ఎన్ టి యు సి కి అనుబంధంగానున్న జాతీయ కిసాన్ కాంగ్రెసు (హైదరాబాద్) కార్యవర్గం విశాలాంధ్ర నిర్మాణాన్ని సమర్థిస్తూ కాంగ్రెసుకార్యవర్గంనైకొన్న నిర్ణయాన్ని బలపరిచింది

## హైదరాబాద్, నిజామాబాద్, జగిత్యాల మున్నగు చోట్ల విద్యార్థుల హర్తాళ్

హైదరాబాదు, నవంబర్ 12

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణమే తమ అభిమతమని వ్యక్తపరుస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలలు, కొన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు నేడు నగరంలో సమ్మెజరిపి యిటీవల ఎన్నడూ కానరానంత పెద్ద బ్రహ్మాండమైన ఊరేగింపు తీశారు

ఊరేగింపు నగరి ముఖ్యవీధులగుండా సాగి ప్రతాపగిరి కోరికి చేరుకొన్నతర్వాత ఒకబహిరంగసభ జరిగింది 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే మా విద్యార్థుల వాంఛ ఒకవిశాలాంధ్ర నిర్మాణం వల్ల హైదరాబాద్ ప్రజల శ్రేయస్సుకు భంగం వాటిల్లగలదు అందువలన ఈ విషయమై ఎస్ ఆర్ సి సిఫారసును ఆమోదించాలని కోరుతున్నారు దీనితప్పితే అనాదనీయమైన తీవ్రపరిస్థితులుఏర్పడగలవు" అని హెచ్చరిస్తూ ఈ సభలో ఒక తీర్మానం చేయబడింది

(వివరాలు 2 వ పేజీలో)

### నిజామాబాద్‌లో సంపూర్ణ హర్తాళ్

తెలంగాణ విద్యార్థి సంఘ కార్యాలయానికి చేరిన టెలిగ్రాంలనుబట్టి నిజామాబాద్, జగిత్యాల, హనుమకొండ, వరంగల్‌లలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగినట్లు తెలుస్తున్నది నిజామాబాద్‌లో 5000 మంది విద్యార్థులతోకూడిన బ్రహ్మాండమైన ఊరేగింపు తీయబడింది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనికోరుతూ వారొక తీర్మానం చేశారు తమ ఆశయం నెరవేరే వరకు విద్యార్థులు విశ్రమించబోరని ఆ తీర్మానం పేర్కొన్నది పట్టణంలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది ఒక్కషాపుకూడ తెరువబడలేదు

### జగిత్యాలలో

జగిత్యాలలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది 2000 లకు పైగా విద్యార్థులు పాల్గొన్న పెద్ద ఊరేగింపు వీధులగుండా సాగింది పట్టణ జీవితం స్తంభించి పోయింది ప్రజలు ముఖ్యంగా పూలవాండ్లు చాల ఉత్సాహంతో హర్తాళ్‌లో పాల్గొన్నారు ప్రత్యేక తెలంగాణరాష్ట్రాన్ని కోరుతూ కాంగ్రెసు హైకమాండ్‌యొక్క ఉపసంఘానికి టెలిగ్రాంలు పంపబడినవి

హనుమకొండ, వరంగల్‌లలో

విశాలాంధ్ర ఏర్పడరాదంటూ హనుమకొండ, వరంగల్ నగరాలలో నేడు బ్రహ్మాండమైన హర్తాళ్ జరిగింది విశాలాంధ్రను వ్యతిరేకిస్తూ కాంగ్రెసు హైకమాండ్‌కు టెలిగ్రాంలు మెమోరాండాలు పంపింపబడినవి

### శ్రీ ఎమ్ రామచంద్రరావు ప్రకటన

ఆంధ్రమహాసభ మాజీఅధ్యక్షుడు శ్రీ మందుముల రామచంద్రరావుగారు నేడొకప్రకటనచేస్తూ తెలంగాణ, విశాలాంధ్రవాదోపవాదాలు చాల తీవ్రరూపాన్ని ధరించినందున రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ సిఫారసులన్ని ఆమోదించవలసిందిగా కాంగ్రెస్ హైకమాండ్‌కు విజ్ఞప్తిచేశారు

ప్రజలు సమ్మతిస్తేనే విశాలాంధ్రను ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీసూచించినది ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీలు ప్రాతినిధ్యంగల సంస్థగా పరిగణిస్తే ప్రజలలో అధిక సంఖ్యాకులు తెలంగాణరాష్ట్రాన్ని కోరుతున్నట్లు స్పష్టం కాగలదు ఇంకనూ అనేకసంస్థలు ప్రత్యేక తెలంగాణరాష్ట్రాన్ని కోరినవి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్‌లోని కొందరుసభ్యుల్ని సమ్మతింపజేసి, హైదరాబాదు శాసనసభ్యులచే తన నిర్ణయాన్ని ఆమోదింపచేయవచ్చును. కాని ఇది ప్రజల మనస్సునుండి ఆందోళనను, ఆతృతను తొలగించలేదు

ఈ సమస్యపై తీవ్రప్రచారం విరమించవలసిందిగా ఆయన విశాలాంధ్రవాదులకు విజ్ఞప్తిచేశారు

## ఖమ్మం యువజన కాంగ్రెస్ తీర్మానం

ఖమ్మం, నవంబర్ 12 ఖమ్మం పట్టణ యువజన కాంగ్రెస్ కార్యవర్గం మరియు కార్యకర్తల సమావేశం యిటీవల శ్రీ జి హెచ్ పాపారావుగారి అధ్యక్షతలో జరిగి రష్యదు రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికపై చర్చ జరిగింది పట్టణ కాంగ్రెస్ సంఘ సభ్యుడు శ్రీ వెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘనివేదిక బహిరంగపరచారు ఆంధ్ర నుండి వచ్చి యిక్కడ స్థిరపడిపోయిన వారే విశాలాంధ్రను కోరుతున్నారు గాని అధిక సంఖ్యాక ప్రజానీకం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి అనుకూలంగాఉన్నదని ఆయన నన్నారు కొన్ని వార్తా పత్రికల వైఖరిని విమర్శిస్తూ తెలంగాణ భవిత వ్యాన్ని తెలంగాణ ప్రజలకే విడువాలని ఆయనన్నారు

హైదరాబాద్ రాష్ట్రంవిషయమై కమీషన్ సిఫార్సులు న్యాయమైనవని బదేండ్ల తరువాత విశాలాంధ్ర ఎర్పడవచ్చునని పేర్కొంటూ ఒక తీర్మానం చేయబడింది తెలంగాణ మరియు విశాలాంధ్రకోరే యిరువర్గాల ప్రజలు తమ వాంఛను సఫలీకృతం చేసుకోవడానికై ఆందోళన ప్రారంభించగా శాంతియుతంగా, ప్రజాస్వామిక రీతిలో తమ కోరికను వ్యక్తంచేయాలని ఆ తీర్మానం పేర్కొన్నది

శ్రీ పెద్ది లక్ష్మీనారాయణ తీర్మానాన్ని బలపరిచారు శ్రీయుతులు సి హెచ్ రామకోటి, పి యజ్ఞనారాయణ, బి రాజలింగం, లక్ష్మీనరస్యయ్య ఈ సందర్భంలో ప్రసంగించారు

## నాయీ సంఘ సమర్థన

హైదరాబాద్, నవం 12 హైదరాబాద్ రాష్ట్ర నాయీనభ సంయుక్త కార్యదర్శి శ్రీ పి రామయ్య, కార్యవర్గసభ్యుడు శ్రీ రఘురాం నేడొక ప్రకటనచేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే ప్రజావాంఛలను నెరవేర్చవలసిందిగా కాంగ్రెసుహైకమాండ్‌కు విజ్ఞప్తి చేశారు వెనుకబడిన తరగతుల సంఘం

హైదరాబాదు ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గం నవంబరు 9 వ తేదీన సమావేశమై రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికను పరిశీలించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని కోరుతూ ఒకతీర్మానం చేసింది

'మిర్రాజ్' సంపాదకుని ప్రకటన

"మిర్రాజ్" పత్రికా సంపాదకుడు శ్రీషిడా ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ సిఫార్సుచేసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా స్వయంపోషకం కాగలదన్నారు స్వార్థపరులు విశాలాంధ్ర వాదాన్ని బలపరచుకోవడం కొరకు తెలంగాణరాష్ట్రంలోని ఖర్చు అంకెల్ని ఎక్కువగా పేర్కొంటున్నారని అది నిజం కాదని ఈయన పేర్కొన్నారు

## నాయకుల ఢిల్లీ ప్రయాణం

### తెలంగాణ భవితవ్యంపై చర్చలు

హైదరాబాద్, నవం 12

రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె. వి నరసింగరావుగారు తెలంగాణ భవితవ్యంపై చర్చించే నిమిత్తం కాంగ్రెసు హైకమాండ్ పిలుపుపై నేడు విమానంలో బయలుదేరి న్యూఢిల్లీకి బయలుదేరారు

లీకలో కల్పించబడునని శ్రీ జగజ్జీవనరాం అన్నారు.

(7 వ తేదీ) సోమవారంనాడు ప్రత్యేక తెలంగాణా నిర్మాణమును కోరుతూ వరంగల్ హన్మకొండ సమ్మె జరిపి ఊరేగింపు తీసినప్పటి విద్యార్థులు ఇందులో మొత్తము విద్యాలయాలన్ని పాల్గొన్నవి

## విదేశాలలో భారతీయుల సంస్కృతవిద్యాభ్యాసం

### రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ వివర్శ

తిరుపతి, నవంబరు 12

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేటుకు ప్రారంభోత్సవం చేస్తూ భారతదేశంలో ఇండోలజీ విద్యాభ్యాసానికి చాల అభివృద్ధిచెందిన సంస్థ అవసరమన్నారు రాష్ట్రపతి ఈ సందర్భంలో 'భారతీయ విద్యార్థులు సంస్కృతం నేర్చుకోవడానికి ఇంగ్లండు తదితర విదేశాలకు ఎందుకు వెడుతారు?' అనిపశ్నించారు.

"మనం శాస్త్ర విజ్ఞాన సముపార్జనను నిర్లక్ష్యం చేయలేకున్నా దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు వివిధ శాస్త్ర విభాగాలపై ప్రత్యేకతను కలిగివుండి ఒకే విభాగం పదేపదే వివిధచోట్ల లేకుండా చేయాలి" అని రాష్ట్రపతి అన్నారు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సంస్కృతం, ఇండోలజీ విద్యాబోధనలో ప్రత్యేకతను కలిగివుండాలి వాటికే ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలని రాష్ట్రపతి సూచించారు

ఆర్ట్సులో మూడు, సైన్సులో మూడు మొత్తం ఆరు ఆనర్సు తరగతులుగల శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి గత సంవత్సరం సెప్టెంబరునెలలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ప్రారంభోత్సవం చేశారు ఆంధ్రానీ రాయలసీమ ప్రాంతానికి చెందిన 13 కళాశాలలు ఈవిశ్వ విద్యాలయానికి అనుబంధం చేయబడుతవి

రాష్ట్రపతి తన ప్రసంగంలో నలంద విశ్వవిద్యాలయాన్ని ప్రస్తావించి ఆ ప్రాచీన కాలంలో అదైనా, టిబెట్ మున్నగు విదేశాల నుండి విద్యార్థులు, పండితులను ఆకర్షించినదన్నారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకూడ అదేవిధంగా ప్రపంచమంతటినుండి ఉన్నతవిద్యావేత్తల్ని, పండితుల్ని ఆకర్షించాలని ఆయనన్నారు

ఇంతకుముందు రాష్ట్రపతి గ్రంథాలయానికి, సైన్సులేబరేటరీకి శంకుస్థాపన చేశారు

ఆంధ్ర గవర్నర్ శ్రీ సి ఎం త్రివేది రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ ఈ విశ్వవిద్యాలయంపై రు 38,0,000 ఖర్చుకు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ ఆమోదించినది శ్రీ వెంకటేశ్వర ఆలయ దేవస్థానంవారు రు 6,50,000 విరాళమిచ్చారు

ఉదయం రాష్ట్రపతి తిరుపతి కొండపైగల శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించారు

(యు-పి-ఐ)

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు సంస్కృత విశ్వపరిషత్తు సందర్భంలో తిరుపతి వెళ్ళినందున అక్కడినుండి ఢిల్లీ బయలుదేరుతున్నారు

ఆంధ్రా నాయకులు సూడ ఢిల్లీకి వెళ్ళి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ఢేబర్, ప్రధాని నెహ్రూ, మౌలానా ఆజాద్, పండిత్ పంత్‌లతో కూడిన ఉపసంఘంలో చర్చలు జరుపుతారు

హైదరాబాద్ ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షుడు శ్రీ బొజ్జం నర్సింహులు, ఎస్సీ జాతుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి రామారావు, ఎం ఎల్ ఏ ప్రధాన కార్యదర్శి శ్రీ సి శ్రీరాములుకూడ ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను కేంద్రానికి నచ్చజెప్పడానికై ఢిల్లీ వెళ్ళారు

## అలిఘర్‌లో ప్రధాని నెహ్రూ

అలిఘర్, నవం 12 ప్రధాని నెహ్రూ నేడక్కడ మాట్లాడుతూ ఇండియా ద్వితీయ ఎంచవర్ష ప్రణాళిక ఆశయం సోషలిస్టువ్యవస్థనమాజ నిర్మాణాన్ని సాధించడమన్నారు అలిఘర్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపనచేస్తున్న శ్రీ నెహ్రూ ఇండియాలో విప్లవాలను ఎవరూ కోరరన్నారు

## మద్రాసులో రాష్ట్రపతి

మద్రాసు, నవం 12 రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు నేటి రాత్రి తిరుపతినుండి యిక్కడికి వచ్చారు మద్రాసు గవర్నరు, ముఖ్యమంత్రి మేయర్ ప్రభృతులు స్వాగతమిచ్చి ప్రధానన్యాయమూర్తి, కాన్సులు మంత్రులు ముఖ్యులవారు పరిచయం చేశారు రాష్ట్రపతి గవర్నరువెంట రాగా రాజభవన్‌కు కారులో వెళ్లారు

## ద్వితీయ ప్రణాళికా కాలంలో మరో 2న్నర లక్షల టెలిఫోన్‌ల ఏర్పాటు

### కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీజగజ్జీవనరాం వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 12

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రస్తుతం గల రెండున్నర లక్షలుగాక మరో రెండున్నరలక్షల టెలిఫోన్లు ఏర్పాటుచేయబడునని శ్రీ జగజ్జీవనరాం ప్రకటించారు

భారతప్రభుత్వం న్యూఢిల్లీ, మాస్కోలమధ్య నూటిగా విమాన యానాన్ని ఏర్పాటుచేసే అవకాశాల్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రప్రభుత్వ కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగజ్జీవనరాం నేడిక్కడ పత్రికావిలేఖరుల సమావేశంలో నెల్లడించారు

ద్వితీయ పంచవర్షప్రణాళికాకాలములో మరో రెండున్నరలక్షల టెలిఫోన్లు ఏర్పాటుచేయబడునని శ్రీ జగజ్జీవనరాం అన్నారు ప్రస్తుతం దేశములో రెండున్నరలక్షల టెలిఫోన్లు వున్నవి

ప్రస్తుతం టెలిఫోన్ల డిమాండ్ ఈ విధంగావుంది బొంబాయి 53000, కలకత్తా, 30,00, ఢిల్లీ, 10,000, మద్రాస్, 0,0, మిగిలిన అన్నిప్రదేశములూకలసి 5,000 మొత్తం 1,90,000 వీటిని అనుమతించడమేగాక మరో లక్షా 30 వేల టెలిఫోన్లు ఏర్పాటు చేయబడుతాయి

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కమ్యూనికేషన్సమంత్రాంగపుపద్దురు రు 153కోట్లనుండి రు 155 కోట్లకు ప్లానింగ్‌కమీషన్ తగ్గించినదు శ్రీజగజ్జీవనరాం పేర్కొంటూ మంత్రాంగం సక్రమముగా పనిచేస్తే రు 112 కోట్లవరకుకూడ అభివృద్ధికి అదనపు ఖర్చును పెట్టుకొనడానికి ప్లానింగ్ కమీషన్ హామీయిచ్చింది

ఉద్యోగులు సక్రమంగా పనిచేసి కేటాయించబడిన మొత్తాన్ని వ్యయపరచగలరనే ఆశాభావంతో మంత్రాంగం రు 14 కోట్లప్రాతిపదికపైనే ప్రణాళికల్ని చేపట్టినదని మంత్రి అన్నారు

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో రు 78 కోట్లు కేటాయించబడినవి అందు రు 72 కోట్లు ఖర్చుకాగలవని మంత్రివర్గపు అంచనా

ద్వితీయపంచవర్షప్రణాళికాఖర్చుల వివరాలు తంతితపాలాలకు రు 75 కోట్లు, సివిల్ ఏవియేషన్ రు 18 కోట్లు, రెండు ఎయిర్ కార్పొరేషన్ రు 3 కోట్లు, టెలిఫోన్ పరిశ్రమ రు రెండుకోట్లు, విదేశాలకు కమ్యూనికేషన్స్ రు 27 కోట్లు మెటియోరలాజికల్ శాఖ రు రెండు కోట్లు

వివిధ రేడియోలకు మొత్తం 2,20,00 అదనపు ఉద్యోగాలు ద్వితీయప్రణాళికలో కల్పించబడునని శ్రీ జగజ్జీవనరాం అన్నారు.

## బళ్లారి జిల్లాలకోసం సత్యాగ్రహం చేస్తారట

'ఖండరాజ్య నిర్మాణపరిషత్తు' బెదిరింపు

హోస్పేట, నవం 12

బళ్ళారి జిల్లాలోని మూడు తాలూకాలు ఆంధ్రరాష్ట్రానికి మార్చబడవని కేంద్ర ప్రభుత్వం కచ్చితమైన హామీ ఇవ్వకపోయినట్లయితే నవంబరు 16 నుండి శాంతియుతంగా సత్యాగ్రహం చేయబడగలదని 'ఖండరాజ్య నిర్మాణ పరిషత్తు' ప్రకటించినది

ఈ సత్యాగ్రహానికి మొట్టమొదటి డిక్టేటర్ గా శివమూర్తి స్వామి (ఎం ఎ) యుడాలికి నిశ్చయించబడినారు శ్రీ శివమూర్తి స్వామి అధ్యక్షతన పరిషత్తు హంపిలో సమావేశమై ఈ బళ్ళారి జిల్లాల మార్పు సమస్యనుపరిష్కరించడానికి కేంద్రం ఇన్నాళ్ళు తీసుకోనక్కరలేదని న్యాయమూర్తులకమిటీని యేర్పాటు చేసి విచారణ జరిపించవచ్చుననీ తీర్మానించారు

యు పి ఐ

## ఐసెన్‌హోవర్ వాషింగ్టన్ రాక

సోమవారంనాడు గెట్టిస్‌బరుకు ప్రయాణం

వాషింగ్టన్, నవం 12

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిన్న డెన్వర్ నుండి వాషింగ్టన్ చేరుకున్నాడు 7 వారాల క్రితం డెన్వర్ లో ఆయన స్పృహ తప్పగానికిగురై విశ్రాంతి తీసుకుంటున్న తర్వాత వాషింగ్టన్ రావడం యిదే ప్రథమం

సోమవారంనాడు ఐసెన్‌హోవర్ ఇక్కడికి 80 మైళ్ళదూరంలో పెన్సిల్వేనియాలోని గెట్టిస్‌బర్గ్ వద్దగల తన స్వంతఫారంకు వెళ్తారు ఆయన అక్కడే రెండునెలలు ఉంటాడు ఈ రెండు నెలలూ అక్కడనే ఒక "చిన్న వైట్‌హౌస్" అమెరికా రాజ్యాంగసభ) తయారౌతుంది

((యు పి ఐ)


### ఉచితము

40 గాలనుల, కూల్డ్ ఆయిల్ కొన్నవారికి, 5 గాలనులు ఉచితము సేల్సుమెన్ కావలెను.

సంప్రదించండి

మా, 7953, హిల్ స్ట్రీట్
రాంగంజ్, సికింద్రాబాద్


భాగ్యనగర్ ఆహార & వ్యవసాయ కార్యాలయము

హైదరాబాదు మరియు సికింద్రాబాద్ గోదాముల వద్ద యున్న 3334 టన్నుల ధాన్యము మరియు 4666 టన్నుల బియ్యమును 19-5 నవంబరు 22 వ తేదీ ఉ॥ 11-0 గం॥ భారత ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ (ఆహార) సెంట్రల్ రీజన్, "కిర్క్ గేట్సు" సైఫాబాద్ హైదరాబాదు వారి కార్యాలయమున వేలం వేయబడును వేలము యొక్క షరతులు నిబంధనల వివరములు దరఖాస్తుమీద ఉచితమున, సైకార్యాలయమునుండి పొందవచ్చును గెలుపొందిన పాటదారులు పాట డబ్బులో 10% డిపాజిట్ వెల్లించివలయును తెలియజేసి అంచనా మొత్తము తూనిక, పాటదారుమీద యుండును

Ac-504(17)


ఏనుగు మార్కు

బూట్ పాలిష్

మీ వాటర్ ప్రూఫ్ బూట్లను, చెప్పులను మరియు ఇతర పాదరక్షలను దీని వాడక ఎక్కువ కాలము మన్నును

లు సబ్‌సిడిరి ఇండస్ట్రీస్ కం॥ (ఇండియా) లిమిటెడ్
సెంచరీ మిల్స్, ఎదుట
బొంబాయి 33 ఫోన్ నెం 60005


మన్మథ నం॥ ఆశ్వయుజ బ॥ 12 ర
మ 3-13 స్వాతి రా 1-21
ఉ శే వ 7-37 వ (నరకచతుర్దశి)

నవంబర్ 14 బ॥ అమావాస్య
సా 4-21 విశా రా 3-13
ఉ వ 7-23 మొ, 9-7 వరకు
దినం 28-5
సూ ఉ 6-5, సూ అ 5-4
(సర్వత్రం 30, దీపావళి 30)

నవంబర్ 15 మన్మథ నం॥ కార్తీక శు॥ పాడ్యమి సా 5-54 అనూ తె 5 23
ఉ వ 7-33 మొ, 9-21 వరకు

### గీత బోధ

అర్జునుడు ధర్మసమ్మూఢుడై వుండెను. స్వధర్మ విషయమున తనకి మనస్సున మోహముదయించి వుండెను ఆ మోహమును మమత్వమును, ఆసక్తిని తొలగించుటయే గీతయొక్క ముఖ్యమైన ఎని

—వినోబా


# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1955 నవంబర్ 13 ఆదివారము


## "ప్రజా వాంఛ"

ప్రజా రాజ్యములో ప్రజా వాంఛ మన్నింపబడగలదని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జె వి. నర్సింగరావుగారొక పత్రికా సమావేశములో స్పష్టపరచిన కారణాన హైదరాబాద్ స్టేటు భవిష్యత్తువిషయంలో ప్రజలలో యేర్పడిన కొన్ని అనుమానాలు దూరంకాగలవు హైదరాబాద్ ప్రజాభిప్రాయాన్ని తెలుసికోకుండా అంతిమ నిర్ణయాన్ని చేయబోమని కాంగ్రెసు కార్యవర్గంవారు తీర్మానించగా వారు బలవంతాన విశాలాంధ్ర నిర్మాణము గావించనున్నారని కొన్ని పత్రికలు, కొందరు నాయకులు ప్రచారం సాగిస్తున్నారు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని స్పష్టీకరణవల్ల కాంగ్రెసు హైకమాండువైఖరి నిజస్వరూపంలో తెలియవస్తున్నది

సర్వజనామోదముతో యేదైనా ప్రతిపాదిన అంగీకరిస్తే తప్ప తాము రాష్ట్రాల ప్రనర్నిర్మాణ సంఘ సిఫారసులనే అమలుపరచగలమని ఎండిత నెహ్రూ, శ్రీ ఢేబర్ మున్నగు అగ్రనాయకులు పదే పదే తెలియజేసి యున్నారు హైదరాబాద్ విషయంలో ప్రత్యేక విధానం అవలంబించబడునని చెప్పుట కెట్టి ఆధారాలు లేవు ఈ సందర్భంలో ప్రచార దృష్టితో విశాలాంధ్రవాదులు గావించే ప్రకటనలు చెప్పే అన్వయాలను చూచి యెవ్వరూ మోసపోకూడదు

హైదరాబాద్ స్టేటులో అధిక సంఖ్యాకులు విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకంగానున్న విషయాన్ని ముఖ్యమంత్రిగారున్ను తమ ప్రకటనలో అంగీకరించియున్నారు మొదటినుండి విశాలాంధ్ర సుబలపరుస్తున్న ఆంధ్రపితామహ శ్రీ మాడపాటి హన్మంతరావు పంతులుగారు పరిస్థితిని, ప్రజాభిప్రాయాన్ని గమనించి "అవసరమైన సరిహద్దుల మార్పులతో ఎస్ ఆర్ సి సిఫారసులను అంగీకరించడమే అత్యుత్తమం కాగలదు" అని చెప్పుట ప్రజలలో ప్రత్యేక రాష్ట్రవాంఛ యెంత గాఢంగా వున్నదో స్పష్టపరుస్తున్నది శాంతియుత పద్ధతులద్వారా విశాలాంధ్ర నిర్మాణం జరగాలంటే ప్రస్తుతం కమిషన్ సిఫారసుల నంగీకరించుట అవసరమని శ్రీ హన్మంతరావుగారు తెలియజేసిరి విశాలాంధ్రవాదులీ సలహాలను పాటించి ఉద్రేక వాతావరణాన్ని సృష్టించే ప్రకటనలు ప్రయత్నాలు మానుకొనెదరని ఆశిస్తున్నాము లేనిచో యిప్పుడే శాశ్వతంగా ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం జరగాలనే వాదము బలపడగలదు.

శ్రీ కొండా వేంకటరంగారెడ్డి, శ్రీ జె వి నర్సింగరావు గారు నిన్న ఢిల్లీ వెళ్ళే సమయంలో ప్రజలు వెల్లడించిన ఉత్సాహం, అన్నికళాశాలల విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన తమ లక్ష్యమని తెలియజెప్పుటకై గావించిన సమ్మె నాయకులకు యదార్థ స్థితిని తెలియజేయగలవు

## జానపద సంగీత సేకరణ

ప్రత్యేక దళాల యేర్పాటు

న్యూఢిల్లీ, నవం 12

భారతదేశంలోని వివిధప్రాంతాలకు చెందిన జానపద సంగీతాన్ని సేకరించి దానిని పరిరక్షించడానికి రూపొందించబడిన కార్యక్రమం నవంబరు 9వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర సమాచార, రేడియో శాఖ యొక్క కేంద్ర సంగీత సలహా సంఘం చర్చించి, దానిని ఆమోదించింది

ఆ సమావేశానికి అధ్యక్షతవహించిన సమాచార, రేడియో శాఖా మంత్రి డా॥ బి వి కేస్కార్ ఆల్ ఇండియా రేడియో వారి ప్రతిపాదనలను వివరిస్తూ దేశమంతటా జానపదకళలను పునరుద్ధరించడం అత్యంతావశ్యకమని, ఆరంభంలో ప్రవీణులైన వారి అజమాయిషీ క్రింద దేశం వివిధ ప్రాంతాలలోని జానపదసంగీతం రికార్డు చేయబడాలని పేర్కొన్నారు

ఇందుకోసం ప్రత్యేక జానపద సంగీత శాఖలను నెలకొల్పి ఆయా ప్రాంతాలలోని జానపద సంగీతాన్ని సేకరించడానికి ఆల్ ఇండియా రేడియో నిర్ణయించింది అస్సాం ఇరుగుపొరుగు ప్రాంతాలకు; ఒకటి పశ్చిమప్రదేశ్ లోని కొండజాతిప్రాంతాలు, బీహారు, ఒరిస్సాలకు ఒకటి, సౌరాష్ట్ర, రాజస్థాన్‌కు ఒకటి, కేరళ, కర్ణాటకులకు ఒకటి మొత్తం నాలుగు జానపద సంగీత సేకరణ దళాలు నెలకొల్పబడ్డాయి ఈదళాలకు రికార్డర్లు, స్టేజను గాయనులు, జనరేటర్లు, ఇంజనీరింగు సిబ్బందీ, కార్యక్రమ సిబ్బందీలను సమకూరుస్తారు

ఆల్ ఇండియా రేడియో సంగీత కార్యక్రమాలను, అభివృద్ధి చేయాలనీ, ఇతర బ్రాడ్‌కాస్టింగు సంస్థలలో మాదిరిగా ప్రవీణుల ఆజమాయిషీక్రింద నిర్వహించబడితే సంగీత కార్యక్రమాల నాణ్యం ఎక్కువ కాగలదనీ ఈ సమావేశంవారు అభిప్రాయపడ్డారు

భారతదేశంలోని వివిధ రేడియో కేంద్రాలలోను ప్రత్యేకాహ్వానితుల సమక్షంలో సంగీత కార్యక్రమాలను ఎక్కువగా జరపాలనే సమస్యకూడ చర్చకు వచ్చింది ఆల్ ఇండియా రేడియో ప్రసారంచేస్తున్న సంగీత పాఠాలు, సంస్కృతధ్యాన శ్లోకాలను రికార్డుచేసే విషయం ఈ సమావేశం చర్చించింది ఆల్ ఇండియా రేడియోవారు నిర్వహిస్తున్న సంగీత నాటకాలు ప్రోత్సాహకరంగా వున్నాయని వాటిని యికముందు కూడ కొనసాగించాలని ఈ సమావేశం అభిప్రాయపడింది

# "ప్రత్యేక తెలంగాణమే మా విద్యార్థుల వాంఛ"

## నగరంలో విద్యార్థుల హర్తాళ్; బ్రహ్మాండమైన ఊరేగింపు; బహిరంగ సభలో తీర్మానం

హైదరాబాద్, నవం 2

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలలు, కొన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు యీ వేళ హైదరాబాద్ నగరంలో లాంఛనప్రాయమైన సమ్మెజరిపి ఊరేగింపు తీశారు

నేడు తమ విద్యాసంస్థలకు హాజరైన విద్యార్థులు బయటికి వచ్చి బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపి ప్రతాపగిర్జి కోఠీకి చేరుకొన్నారు అక్కడ జరిగిన బహిరంగ సభలో యీ దిగువ తీర్మానం కావించారు

"ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణాన్ని, సూచిస్తూ ఫజులలీ కమిషన్ కావించిన సిఫారసును హైదరాబాద్ విద్యార్థులమగు మేము ఆహ్వానిస్తూ యీ సిఫారసు ఆమోదింపబడి అమలు జరుగాలని కోరుతున్నాం ప్రత్యేక తెలంగాణరాష్ట్రం స్వయం పోషకమే కాగలదు, ఈ అంశాన్ని ఎస్ ఆర్ సి కూడా అంగీకరించింది తెలంగాణ వెనుకబడిన ప్రాంతం కావున విశాలాంధ్ర నిర్మాణంవల్ల హైదరాబాద్ ప్రజల శ్రేయస్సుకు భంగం వాటిల్లగలదు అందువల్ల ఏ మార్పూగాని, ప్రాతిపదిక పూర్వకమైన మార్పులు-కూర్పులుగాని లేకుండా హైదరాబాద్ రాష్ట్రం విషయంలో ఎస్ ఆర్ సి సిఫారసును ఆమోదించాలని కోరుతున్నాం దీనికి తప్పితే అవాంఛనీయమైన తీవ్ర పరిస్థితులు ఏర్పడగలవు"

శ్రీ వెంకట్రామరెడ్డి (ఎల్ ఎల్ బి విద్యార్థి) యీ సమావేశములో మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజల్లో 90శాతం ప్రత్యేక తెలంగాణ నిర్మాణాన్ని కోరుతుండగా వెంకటరంగారెడ్డి, చెన్నారెడ్డి, జె వి నర్సింగరావుగార్లు ముగ్గురే ప్రత్యేక తెలంగాణను కోరుతున్నారనడం శుద్ధాబద్ధం అన్నారు ఇంతవరకూ ప్రశాంతంగా ఉన్న విద్యార్థులు యీ సందర్భంలో 'మాకు విశాలాంధ్రవద్దు' 'ప్రత్యేక తెలంగాణ జిందాబాద్' అని నినాదాలు చేశారు

యూనివర్సిటీవద్ద ఆర్ట్సు కాలేజి విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ జగదీశ్ చంద్రను విద్యార్థులు కొందరు చుట్టుముట్టి 'మీరు విద్యార్థులు విశాలాంధ్రకు అనుకూలంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి మెమోరాండం ఇచ్చారాలేదా?' అని ప్రశ్నించారు దానికి ఆయన తానామెమోరాండం విద్యార్థుల తరఫున ఇవ్వలేదనీ వ్యక్తిగతంగా సమర్పించానని సమాధాన మిచ్చారు

ప్రత్యేకతెలంగాణ నిర్మాణాన్ని కోరుతూ కొన్ని కళాశాలల విద్యార్థియూనియన్లుకూడా తీర్మానాలు చేశాయని తెలియవచ్చింది.

(ఎ ఎన్ ఎస్)

## అన్ని భూములపై నీటిపన్ను

నిర్బంధంగా శిస్తు వసూలుకు సంకల్పం

కర్నూలు నవం 10

కొన్ని నీటిపారుదల సౌకర్యాలు కల్పించబడిన భూములన్నిటిపైనా నిర్బంధంగా నీటి పన్నును వసూలు చేయడానికి సంకల్పించబడిన బిల్లును ఆంధ్ర ప్రభుత్వం నేడు గజిట్ లో ప్రకటించినది

ఈ బిల్లు ఆశయ లక్ష్యాలలో ప్రభుత్వం కల్పించిన నీటి పారుదల సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకొన బడాలనీ దీనికై నిర్బంధంగా నీటి పన్నును వసూలుచేయడం అవసరమని పేర్కొన్నది

రైతులు తమ భూముల్ని నీటి పారుదలకు సిద్ధం చేసుకోవడానికి వీలుగా ప్రాజక్టు పూర్తి అయిన రెండేండ్లవరకూ ఎట్టిపన్నూ విధించబడదు

ఈ బిల్లు నవంబరు 25 నుండి సమావేశమయ్యే రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెటబడుతుంది

## సచ్ఛీలం, సత్ప్రవర్తనలు

తిరుపతిలో శ్రీ మున్షీ అభిభాషణ

తిరుపతి, నవం 12

"ప్రస్తుతతరంవారికి సత్ప్రవర్తన లోపిస్తున్నది దీనికి కారణం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులుకూడానే" అని యు పి గవర్నర్ శ్రీ కె ఎం మున్షీ నిన్న తిరుపతి ఎమెచ్యూర్స్ అసోసియేషన్‌ను ప్రారంభిస్తూ పేర్కొన్నారు ఇటువంటి అసోసియేషన్‌ల ప్రాథమిక ధర్మం సచ్ఛీలాన్ని, సత్ప్రవర్తనను వ్యాప్తికితేవడమేనని ఆయన పేర్కొన్నారు

వెనుకటి కాలంలో సత్ప్రవర్తన ఉత్తమ పుట్టుకకు చిహ్నంగా గమనించేవారు ఇప్పటి ప్రజాస్వామ్య యుగంలో ప్రతివారూ ఉత్తమవంశం జాతులే కావున అందుకు తగిన ఉత్తమ గుణాలనుకూడా కలిగిఉండాలని శ్రీ మున్షీ పేర్కొన్నారు

నాట్యసమితి వంటిసంస్థలద్వారా సాంస్కృతిక పోషణ నాయన కోరారు

## గుల్బర్గా కమ్యూనిటీ ప్రాజెక్టు

శ్రీ ఎస్. కె డే ప్రశంస

గుల్బర్గా, నవంబర్ 12

"కమ్యూనిటీ ప్రాజెక్టు అభివృద్ధి వ్యవహారాల్లో మిగతా దేశంలో కంటె హైద్రాబాద్‌లో కొంత అభివృద్ధి కనిపిస్తున్నది గుల్బర్గా కమ్యూనిటీ అభివృద్ధి బ్లాక్ 15 నెలలక్రితం స్థాపించబడినప్పటికీ నేను చూసినవాటి అన్నిటికన్న ఉత్తమముగాఉన్నది" అని భారత ప్రభుత్వ కమ్యూనిటీ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఎస్ కె డే అన్నారు

ప్రధాననివాసాన్ని కొన్ని కమ్యూనిటీ ప్రాజెక్టుబ్లాకుల్ని పర్యటించి చూడవలసిందిగా కోరదలుచుకున్నాను గాని ఏబ్లాకులో పర్యటించమనాలో నిర్ణయించుకోలేదనీఇప్పుడు ఆనిర్ణయానికి వచ్చాననీ ఆయన గుల్బర్గాకమ్యూనిటీఅభివృద్ధిబ్లాకులో ప్రసంగిస్తూ అన్నారు

ఆయన రెండురోజులు గతవారములో ప్రాజెక్టుప్రాంతంలో పర్యటించారు ఫరహాబాద్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగించారు కూడా

సుల్తాన్‌పూర్ గ్రామంలోకూడా శ్రీ ఎస్ కె డే ప్రసంగించారు ఈ గ్రామాన్ని పోలీసులు అభివృద్ధికి తెచ్చారు శాంతి భద్రతల రక్షణకు బాధ్యతవహించే పోలీసులు జాతి నిర్మాణ కార్యక్రమాల్లో కూడా విజయవంతంగా పనిచేయగలరని హయిద్రాబాద్ పోలీసులు నిరూపించి మిగిలిన రాష్ట్రాలకు మార్గదర్శకులయ్యారని శ్రీఎస్ కె డేఅన్నారు

(ఎ ఎన్ ఎస్)

# భారత దేశైక్యతకు సంస్కృతమే ప్రాతిపదిక

## సంస్కృత విశ్వపరిషత్ సభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఉద్ఘాటన

తిరుపతి, నవం 11

"సంస్కృతం ఒక సంపత్ఖని మన పురావిజ్ఞానము, విజయము అందు నిక్షిప్తమైఉన్నాయి భావన, కళ యీ రెండూ సంస్కృతభాషలో రూపొందాయి. మన జాతీయాదర్శాలకు, సాంస్కృతిక సంప్రదాయాలకు, భారతదేశంలోని నవీన భాషాభ్యుదయానికి సంస్కృతమే మాతృక- ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందనిభాషలుకూడా పరస్పర సంబంధం, మత సాంస్కృతిక సాన్నిహిత్యాలవల్ల ఎంతో పదజాలాన్ని సంస్కృతంనుండి స్వీకరించాయి" అని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు సంస్కృత విశ్వపరిషత్తు సభలనుప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

తిరుపతి ఏడుకొండలవాని సమక్షంలో భాషామాతృకఅయిన సంస్కృతభాష సముద్ధరణకుగాను 1400 మంది సంస్కృత విశ్వపరిషత్తు ప్రతినిధులు సమావేశమైన యీ సభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి సంస్కృతభాషనుగూర్చి ఇలా అభిప్రాయమిచ్చారు

"నాకు సంస్కృతాన్ని గురించిన అభిమానం విషయం కచ్చితంగా వివరించాలంటే కొంతభాషావశ్యకతవల్ల, కొంత సంస్కృతభాషాతత్వంనాలో ఉండడంవల్లననిచెప్పాలి సంస్కృతభాష భారతదేశానికి సంస్కృతి, స్ఫూర్తి, చైతన్యం, అధ్యాత్మికతమూర్తీభవించిన భాష సంస్కృతం విజ్ఞాన నిక్షేపంగామనడానికి పాలి, ప్రాకృత భాషలు ఎంతో ఉపకరించాయి

పాలి, ప్రాకృతభాషలు ప్రధానమైనవని అంగీకరించినట్లయితే సంస్కృత ప్రాముఖ్యాన్ని అంగీకరించినట్లే సంస్కృతమే లేకుంటే పాలీ, ప్రాకృతాలు సరిగా బోధపడవు కళలవిషయంలోగాని, చరిత్రలో అఖాతాలను పూడ్చదలచినప్పుడుగాని సంస్కృత పరిజ్ఞానం అత్యావశ్యకం

భారత దేశైక్యతకు ప్రాతిపదిక సంస్కృతభాష అనడంలో ఎంతో సత్యంఉంది రెండువేల ఏండ్లక్రితం విషయం ఆలోచించండి, ఈనాటి భారతదేశం కన్నా ఆనాటి భారతదేశం ఎంతోవిశాలమైనది సుదూరాల్లో ఉండేవారుకూడా సన్నిహితంగా మెలుగగలిగేవారు ఆనాడు రవాణా సౌకర్యాలు లేకపోయినవని యీనాడు అనుకున్నప్పటికీ దేశంలుమూలలా ఒకే విద్యావిధానం, ఒకే ఆచారం, ఒకే విశ్వాసం వ్యాపించింది ప్రజల భావనా బలానికి ఐక్యతకు ప్రధానమూలం ఆనాటి సంస్కృతభాషయే, ప్రాంతీయ భాషలను కొందరు కొన్నిచోట్లవాడినప్పటికి ఆనాడు ప్రజల జాతీయ భాషసంస్కృతమే "అనేకయుగాల పర్యంతం సంస్కృతభాష ఆఉన్నత స్థాయిలో నడిచింది ఇదంతా భారత దేశ సాంస్కృతిక ప్రగతికి సంస్కృతభాష ద్వారా జరిగిన సేవను వ్యక్తంచేయగల విషయం"

సంస్కృత విశ్వపరిషత్తు కౌన్సిల్ యీ సాయంత్రం వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకళాశాలహాలులో యు పి గవర్నర్ శ్రీ కె ఎం. మున్షీ అధ్యక్షతన సమావేశమై ప్రతినిధులు తెచ్చి నతీర్మానాలను చర్చించింది

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయావరణలో ఉత్సాహసంరంభాల మధ్య మహాపండితులనడుమ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ సంస్కృత విశ్వపరిషత్తు సభలనుప్రారంభించారు

సభాస్థలిని చేరగానే రాష్ట్రపతిని ఆంధ్రగవర్నర్ శ్రీ సి ఎం త్రివేది, ముఖ్యమంత్రి గోపాలరెడ్డి, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె చంద్రమౌళి, ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షుడు వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్ గోవిందరాజులు నాయుడుగారు పూర్ణకుంభంతో ఆహ్వానించారు

### శ్రీ చంద్రమౌళి ప్రసంగం

ఆంధ్ర రెవెన్యూమంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళితనఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసంలో ఇలా వ్రాశారు

"మనదేశ సర్వతోముఖాభివృద్ధికి సంస్కృత భాషాభ్యాసనం అభాషలో నిక్షిప్తమైఉన్న సంస్కృతీ అవగాహనం అత్యవసరం సంస్కృతంలో గర్భమైఉన్న విజ్ఞానం మరే భాషాగ్రంథాల్లోనూ కానరాదు భారతదేశ భవిష్యదుజ్జ్వలతకు అనాదిగా ఆంధ్రులు రాజకీయంగా నేకాక సాంస్కృతికంగా కూడా కృషిచేశారు అప్పుడప్పుడు ఆంధ్రులు దేశాన్ని ఊపివేసిన విభిన్న సంస్కృతుల సమన్వయానికి పనిచేశారు ఉత్తరాన, దక్షిణాన ఎర్పడిన సాంస్కృతిక విప్లవాలను తీర్చి దిద్దడంలోను, సమన్వయ పరచడంలోను ఆంధ్రులకృషి నిరుపమానం సంస్కృత భాష, సాహిత్యం, శాస్త్రం, వేదాంతం, మతం - అన్నీ కూడా ఆంధ్రులెంతో శ్రద్ధాభక్తులతో ఆరాధించి పోషించారు ఆంధ్రరాజులు, సామంతులు సంస్కృత భాషాప్రాముఖ్యాన్ని మనదేశపు టెల్లలను కూడా చాటించి వ్యాప్తంచేశారు గతంలో ఆంధ్రరాజులు సంస్కృతాన్ని అభిమానించారు"

### సందేశాలు

పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ జయంత కృష్ణదేవ్ నివేదికను చదివారు పరిషత్తు సంయుక్త కార్యదర్శి శ్రీ దీక్షితార్ సందేశాలను చదివి వినిపించారు

ఆంధ్ర గవర్నర్ శ్రీ సి ఎం త్రివేది సందేశమిస్తూ రాష్ట్రపతి ఈ సభలను ప్రారంభించడమే వీటికి విజయసూచన అన్నారు

బొంబాయి గవర్నర్ శ్రీ హరేకృష్ణ మెహతాబ్ గతాన్ని తెలుసుకొని భవిష్యత్తును సృష్టించుకోడానికి సంస్కృత భాషాభ్యసనం అవసరమన్నారు

మధ్యప్రదేశ్ గవర్నర్ డా॥ పట్టాభిసీతారామయ్యగారు హైస్కూలు తరగతులలో సంస్కృతాన్ని పార్శ్వభాషగా ప్రవేశపెట్టాలనీ, విదేశాలలో విద్యార్థులు నాలుగు భాషలు నేర్చుకుంటుండగా మన విద్యార్థులు మాతృభాష, హిందీ, సంస్కృతాలు మూడింటినినేర్వజాలరనడం పసలేని వాదమనీ పేర్కొన్నారు

(యు పి ఐ)

## స్త్రీల దినోత్సవం

సహకార సప్తాహం సందర్భంలో

హైద్రాబాద్, నవం 12

అఖిలభారత సహకార సప్తాహం సందర్భంలో బుధవారంనాడు సైదాబాద్ సహకార అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ వద్ద స్త్రీల దినోత్సవంజరిగింది ఈ ఫ్యాక్టరీకి యటీవల కేంద్ర హోం మంత్రి శ్రీ పంత్ ప్రారంభోత్సవం చేసిన విషయం పాఠకులకు విదితమే

శ్రీమతి ప్రేమలతాగుప్త పతాకాన్ని ఎగురవేయడంతో ఉత్సవం ప్రారంభమైనది ఆ తరువాత ఆమె అధ్యక్షతలోనే సమావేశంజరిగింది ఆంధ్ర యువతీమండలి కార్యదర్శి శ్రీమతి ఎ శ్యామలాదేవి తెలుగులో మాట్లాడుచు సహకారోద్యమ వ్యాప్తికి స్త్రీలు తమశక్తిమేరకొనాలన్నారు. జీరా కాంపౌండు బూట్ పాలిష్ సహకార సంఘానికిచెందిన శ్రీమతి సుశీలాదేవి, శ్రీమతి యైమిని కూడ మాట్లాడారు

కేంద్ర సహకార సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు ప్రసంగిస్తూ ఈ ఉద్యమ వ్యాప్తికి అన్నివిధాలా తోడ్పడవలసిందిగా మహిళలకు విజ్ఞప్తిచేశారు

## బెల్లంపల్లి కార్మికులసమ్మె

ఆరుగురు శాసనసభ్యుల విజ్ఞప్తి

హయిద్రాబాద్, నవంబర్ 12

శ్రీమాధవరెడ్డి ఎం పి మరియు అయిదుగురు అసెంబ్లీసభ్యులు జాతి ప్రయోజనాల దృష్ట్యా బెల్లంపల్లి బొగ్గుగని మేనేజిమెంటువారు కార్మికులు ఒక ఒప్పందానికి రావలెనని విజ్ఞప్తిచేశారు మీరు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకొని ఉభయపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చేలా చేయాలని కోరుతున్నారు కె రాజమల్లు ఎం ఎల్ ఎ (సోషలిస్టు) ఈ సందర్భంలో నిరశనదీక్షను ప్రారంభించి నేటికి పదిరోజులయినది.

(యు పి ఐ)

## లాలాగూడా రైల్వే ఆసుపత్రి

హయిద్రాబాద్ నవంబర్ 12

లేబర్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ బి కృష్ణ, ఆర్ టి డి వర్క్స్ మేనేజర్ కె రామారెడ్డిగార్లులాలాగూడా రైల్వే ఆసుపత్రిలో ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వబడడంలేదనే ఫిర్యాదును పరిశీలించడానికి మొన్న ఆసుపత్రికి వెళ్ళారు ఒకప్పుడీ సమస్యపై రోగులు నిరశనదీక్షలూనాలనికూడా భావించారు ఇప్పుడిదిఉన్నతస్థాయిలో పరిష్కారానికిగాసుప్రయత్నాలు జరుపబడుతున్నాయి

## దక్కన్ క్రానికల్ ఉద్యోగుల యూనియన్

సికింద్రాబాద్, నవంబర్ 12

దక్కన్ క్రానికల్ ఉద్యోగుల యూనియన్ శ్రీ కె ఎస్ నారాయణ అధ్యక్షతన గురువారంనాడు సమావేశమై విశాలాంధ్రఅవసరమనీప్రత్యేక తెలంగాణ వాంఛ ఆత్మహత్యనదళ మనీభావిస్తూతీర్మానించారు తీర్మాన ప్రతులు శ్రీ యు ఎన్ ఢేబర్, జవహర్‌లాల్ నెహ్రూ, పండిత్ జి బి పంత్ మౌలానా ఆజాద్, పి సి సి. అధ్యక్షుడు శ్రీ జె వి నర్సింగరావుగార్లకు పంపబడ్డాయి

ముఖ్యాన్ని మనదేశపు టెల్లలను కూడా చాటించి వ్యాప్తంచేశారు గతంలో ఆంధ్రరాజులు సంస్కృతాన్ని అభిమానించారు"

### సందేశాలు

పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ జయంత కృష్ణదేవ్ నివేదికను చదివారు పరిషత్తు సంయుక్త కార్యదర్శి శ్రీ దీక్షితార్ సందేశాలను చదివి వినిపించారు

ఆంధ్ర గవర్నర్ శ్రీ సి ఎం త్రివేది సందేశమిస్తూ రాష్ట్రపతి ఈ సభలను ప్రారంభించడమే వీటికి విజయసూచన అన్నారు

బొంబాయి గవర్నర్ శ్రీ హరేకృష్ణ మెహతాబ్ గతాన్ని తెలుసుకొని భవిష్యత్తును సృష్టించుకోడానికి సంస్కృత భాషాభ్యసనం అవసరమన్నారు

మధ్యప్రదేశ్ గవర్నర్ డా॥ పట్టాభిసీతారామయ్యగారు హైస్కూలు తరగతులలో సంస్కృతాన్ని పార్శ్వభాషగా ప్రవేశపెట్టాలనీ, విదేశాలలో విద్యార్థులు నాలుగు భాషలు నేర్చుకుంటుండగా మన విద్యార్థులు మాతృభాష, హిందీ, సంస్కృతాలు మూడింటినినేర్వజాలరనడం పసలేని వాదమనీ పేర్కొన్నారు

(యు పి ఐ)

## లేఖిని

### శ్రీ మహాలక్ష్మి పూజ

ఆర్యా!

మహా మునులు నిస్వార్థ భావముతో లోక క్షేమమును గోరువారై హిందువుల పండుగలలో కొన్ని విశేష కార్యములను జేయుటకు శ్రేయోదాయకములకు సమయములను ధర్మ శాస్త్రములగు సమయములను ధర్మ శాస్త్రములలో నిర్ణయించిరి

వీటిలో దీపావళి పండుగయొకటి ఈ దీపావళికి సంబంధించిన విషయములనీ క్రింద నుదహరించుచున్నాను

ఏ వారమున ప్రదోషార్ధ రాత్రములయందు అమావాస్య ఘడియలుండునో ఆదినము మహాలక్ష్మి పూజకు యోగ్యమైనది

సాయంకాలమున నుండు త్రయోదశి మొదలు మూడుదినములు లక్ష్మి పూజ చేయుటకు ది 11-11-55 శుక్రవారమునాడే ప్రారంభించి ఆదివారము ది 13-11-55 సూర్యుడస్తమించిన పిదప మహాలక్ష్మిదేవిని పూజించుట శాస్త్రీయము

స్వాత్యభ్యంగ స్నానము చేసిన దినము మహా లక్ష్మిదేవిపూజ లభించుట అలభ్యయోగము

మధ్యరాత్రి అమావాస్యా ఘడియలలో మహాలక్ష్మిని సందర్శించుటచే ఆనమయమును వ్యర్థముచేయరాదు

అర్ధరాత్రివరకు మెలుకువతో నుండి మహాకాళీ మహా సరస్వతీ మహా లక్ష్మి దేవులను ఆరాధించి అనేక మంగళ వాద్య ధ్వనులతో అలక్ష్మిని (జ్యేష్ఠాదేవిని) తొలగించుకొనుట సర్వజనులకును ముఖ్యము

ఈ పై విషయములు ధర్మశాస్త్రములకు అనుకూలములని నిర్ణయించుటకు శ్రీ వైదిక ధర్మ ప్రచారిణీ పండిత పరిషత్తు సిద్ధముగా నున్నది

ఈ రీతిగా సకాల

# ప్రజాభిమతం, స్వయంపోషకత్వం, మిశ్రితమయ్యే కొత్తరాష్ట్రం





నేటి రాత్రి — నేటి రాత్రి
రుస్ రుస్ వాలా వారి "పరిచయ్"
తారలు అభిభట్టాచార్య, షకీల, సజ్జన్, ప్రణతిఘోష్
రాయల్ హైద్రాబాదు — క్రిష్ణా హైద్రాబాదు
నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥
Screen సిల్వర్ స్క్రీన్ రిలీజ్

సంవత్సరమున మహత్తర ఆకర్షణీయ చిత్రముతో అందరికి
శుభాకాంక్షలు.
నిర్మాత, దర్శత్వము.
వి. శా. తారాం.
తా॥ సంధ్య, గోపికృష్ణ, కె ధాటె, మనోహర, భగవాన్
సంగీతము
వసంత్ దేశాయ్.

10 వ మహత్తర సంయుక్త వారము
ప్రభాత్
హైద్రాబాదు
ప్యారడైజ్
సికింద్రాబాదు
ఆటలు, సమయములు 3-15, 6-15, 9-30 గం॥
వి. శాంతారామ్ వారి
రుసక్-రుసక్-పాయల్ బాజె
మహత్తర టెక్నికలర్ చిత్రము
Cima అలంకార్ చిత్రాలు రిలీజ్

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము నేటి రాత్రి
మా అభిమానులకు దీపావళి అభినందనలు
భక్తిరసమైన పాటలు, పులకరింతలుగల నృత్యములతో నిండిన పౌరాణిక చిత్రమును

కె. పిక్చర్స్ వారి
'జైమహాదేవ్'
(గేవా కలర్ చిత్రము)
తారలు - నళినీజయవంత్, త్రిలోక్ కపూర్, మహీపాల్, జీవన్, ఎస్ ఎన్ త్రిపాఠి,
అశోక్ హైద్రాబాదు.
నేడు 3 ఆటలు 3-30, 6-30 మరియు 9-30 గం॥
Trupix సుందర్ పిక్చర్ సర్క్యూట్ రిలీజ్

16 వ సంయుక్త వారము.

వినోదమైన ఆకర్షణ చిత్రము.
ఆర్. కె. ఫిలిమ్స్ "శ్రీ 420"
తా - రాజ్ కపూర్, నాదిర, నర్గిస్, నిమ్మో
నిర్మాత దర్శకులు - రాజ్ కపూర్
సంగీతము - శంకర్ జైకిషన్
దిల్ షాద్ హైద్రాబాదు — అజంతా సికింద్రాబాదు
నేడు 3 ఆటలు - 2-30, 6-0, 9-30 గం॥
(Cima) ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్


## తెలంగాణారాష్ట్రం ఎందుకు కావాలి: విశాలాంధ్ర ఎందుకు వలదు?

### ఒకే భాషకు ఒకే రాష్ట్రంకన్నా ఒక రాష్ట్రానికి ఒకే భాష ఉండాలనే వాదన అభ్యుదయకరమైనది

[6]

శ్రీ హెచ్. సి. హెడా ఎం. పి.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము ఎందుకు? ఏ కారణములవలన సమర్థనీయమో హేతుబద్ధంగా ఇంతకు క్రితం వ్యాసాలలో వివరించిఉన్నాను హేతుబద్ధంగా యే వాదననైనా నిరూపించడమే సక్రమమయిన విధానము విశాలాంధ్ర వాదన యెంత వరకు సమర్థనీయమో? ఆంధ్రలో తెలంగాణా లీనీకరణవలన కలుగగలవని చెప్పబడే ప్రయోజనములు తెలంగాణము ప్రత్యేకముగా ఉండుటవల్ల గూడా ఏ విధంగా లభింపగలవో ఇందు వివరించడమే నా ముఖ్యోద్దేశము.

ఎస్ ఆర్ సి తననివేదికయందలి పేరా 381 పేరాగ్రాఫ్‌లో విశాలాంధ్ర వాదమును సమర్థించినది ఇందు విశాలాంధ్ర నిర్మాణమునకు అవసరమయిన ప్రధాన కారణములేమిటో అన్నింటినీ వివరించినది ఎస్ ఆర్ సి తన నివేదికలోని 5 వ పేరాగ్రాఫ్ (370 నుండి 374) లందు ఈ కారణములను మరికొన్నింటిని వివరంగా చర్చించడం జరిగినది వీటిని మనం సవివరంగా పరిశీలించుదాం

### నదీప్రాంతాలు: రెండు రాష్ట్రాలు

విశాలాంధ్రకై ఎస్ ఆర్ సి పేర్కొన్న ప్రధానకారణము కృష్ణా గోదావరి నదీ ప్రాంతాలు ఒక రాష్ట్రప్రభుత్వ నిర్వహణక్రిందుండడము వాంఛనీయమని వీరి వాదనలో విశాలాంధ్ర అనగా ఈరంగము నుండి రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు మారుగా ఒకప్రభుత్వమును ఏర్పరచడమని మరో మాటలో అన్వయింపవలెను ఆంధ్రతెలంగాణాలను ఏకం చేసినప్పటికి ఈరంగమందు బొంబాయి, కర్నాటకరాష్ట్రము లుండగలవని అంతాఎరిగినదే అనగా కృష్ణా, గోదావరి ప్రాంతాల అభివృద్ధికి ఎస్ ఆర్ సి రెండురాష్ట్రాల ఏకం చేయవలయుననిఅన్న నూ మరి రెండు రాష్ట్రాలు ఈరంగంలో ఉండుటవల్ల వివాదాలుత్పన్నం కాకుండా నిర్మూలింపవలెనన్న తలంపు యేదికలదో అది పూర్తి యగుట లేదన్నమాట అందువలన కమిషన్ ఈ సమస్యా పరిష్కారమునకై పోహించిన విధానము సరియైనదికాదని తేలుతున్నది ఆంధ్రరాష్ట్రము యేర్పడకమునుపు మద్రాస్, హైద్రాబాద్ రాష్ట్రాలు ఈనదీ జలాలను వినియోగించుకొనుటకు గొప్ప ఆటంకాలేమీ ఏర్పడలేదు ఆతర్వాత హైద్రాబాద్-ఆంధ్ర ప్రభుత్వములు గూడా సాఫీగానే వ్యవహరిస్తున్నవి తుంగభద్రి నందికొండ ప్రాజెక్టులు యిందుకు ఆదర్శనీయ ఉదాహరణలుగా పేర్కొనవచ్చును అదికాక నదీజలాల విషయమై ఒకరాష్ట్రం మరో రాష్ట్రం మధ్య వివాదం ఉత్పన్నమైనప్పుడు న్యాయాన్ని పొందుటకు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేకశాసనం కలదు రెండు రాష్ట్రము లుండుటవలన కేంద్రానికి నచ్చచెప్పి యెక్కువ సహాయాన్ని పొందడం, ఆటగానివలె ఆరోగ్యకరమయిన పోటీతత్వంతో త్వరితగతిని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం సాధ్యమగును ఈ వాదన కొందరికి విచిత్రంగా కాన్పించవచ్చును అదరణలో ఇదిఏవిధంగా ఎట్లు ఎక్కువ ఉపయోగకారియో ఇక్కడ వివరిస్తాను

ప్లానింగ్ కమిషన్ అంగీకారం లేనిది ఏపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టును రాష్ట్రప్రభుత్వాలు నిర్వహింపలేవు కేంద్రంనుండి తగు ఆర్థిక సహాయం లభించిననే ఇట్టివి పూర్తి చేయుట సాధ్యము కృష్ణా, గోదావరి నదీ ప్రాంతాల అభివృద్ధికి విస్తృతావకాశాలుకలవు పెక్కు ప్రాజెక్టుల వీనిపై నిర్మింపవచ్చును ఈ ప్రాంతమంతా ఒకే రాష్ట్రం క్రింద ఉన్నపై నింగ్ కమిషన్ ఏఒక లేక మహా తప్పితే రెండుపెద్ద ప్రాజెక్టుల మంజూరు చేయవచ్చును ఒక ప్రాజెక్టును పూర్తి చేశాకరెండవదిచేపట్టండి రెండూ ఒకే తడవ చేపట్టడం ఎందుకు అని అనవచ్చును ఇందుకు బదులు ఒకరాష్ట్రానికి బదులు రెండు ఉన్న ఎక్కువ బలం ఉండటం, ఎక్కువగా వాదించి ఒక్కొక్క రాష్ట్రానికి ఒకటిచొప్పుననైనా ప్రాజెక్టుల పొందవచ్చును మన సంఖ్యాబలం హెచ్చుతుంది ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఈ ప్రాంతాల అభివృద్ధికి తగిన పట్టుదల ఉత్సాహంతో కృషిచేయగలదు నాగార్జునసాగరము కాక మనము గోదావరి లోయ ప్రాజెక్టును పూర్తిచేయవలసిఉన్నది ఇప్పటివరకు దీనితొలిదశను ముగింపగలిగాము ఇంకా మూడు దశల ముగింపవలెను విశాలాంధ్ర ఏర్పడిన ఆంధ్ర ప్రాంతంలోని ఏదైనా ఒక మేజర్ ప్రాజెక్టును వదలుకొనినది గోదావరి లోయ ప్రాజెక్టు పూర్తిచేయుట అంత సులభసాధ్యమైన విషయంకాదు ఇదికాక దేవసూర్ ప్రాజెక్టు నిర్మాణంలోకలదు

### వాణిజ్య సంబంధాలు

ఎస్ ఆర్ సి యొక్క రెండవ వాదన ఆంధ్ర, తెలంగాణాల వాణిజ్య సంబంధాలు ఉభయ ప్రాంతాలకు వాణిజ్యసంబంధాలుఉన్నాయి ఇవి ఇప్పటివలెనే తెలంగాణా ఏర్పడినా ఉండగలవు ఒకవిధంగా అభివృద్ధి చెందగలవు గూడా పేర్వేరు రాష్ట్రాలయినంత మాత్రాన వాణిజ్య వ్యాపారములు జరుపుకొనడంలో అవరోధమేమున్నది హైద్రాబాద్ వాణిజ్య వ్యాపారములు బొంబాయితో ఎంత అధికమో ఆంధ్రతో అస్థాయిలోలేవు అనిచెప్పవచ్చును ఇది సత్యంగూడా మనముడిసరుకులు ముఖ్యంగా నూనె విత్తులు వానిఉత్పత్తులకు బొంబాయిలో ఎక్కువ మార్కెటు ఉన్నది. బొంబాయి నుండి మనం ఎక్కువ సరుకుల దగుమతి చేసుకొంటాం ఆంధ్రకన్నా బొంబాయితో మన వాణిజ్య సంబంధాలు కనీసము పదింతలన్నా హెచ్చు

ఎస్ ఆర్ సి యొక్క మూడవ వాదన పూర్తి ఆంధ్రదేశానికిహైద్రాబాద్ అనువగురాజధానిఅని, హైద్రాబాద్ ఎంతటి! రాష్ట్రమునకైనా నిస్సందేహముగా రాజధాని నగరము కావచ్చును ఇది దక్షిణాఎత్తములో భారతదేశపు రెండవ రాజధానిగా చేయదగినది అందుకు తగు అంకురార్పణ జరిగినదికూడా పెద్దరాష్ట్రమునకు రాజధాని అగుటవల్లహైద్రాబాద్ ప్రాధాన్యము అభివృద్ధి అవకాశాలు హెచ్చగలవు గూడా హైద్రాబాద్‌లో పెద్ద చిన్న పరిశ్రమలు క్రొత్తవి ఎన్నో ఏర్పరచవచ్చును కుటీర గ్రామ పరిశ్రమల అభివృద్ధిచేయవచ్చును కేంద్రం నుండి దాని కార్యాలయాల కొన్నింటిని హైద్రాబాద్‌కు మార్చ వచ్చును. ఉస్మానియాను హైద్రాబాద్ ప్రభుత్వం కేంద్రానికి స్వాధీనం చేయుటకుమారుగా హైద్రాబాద్ నగర పరిసరంలో క్రొత్త విశ్వవిద్యాలయాన్ని తెరవడం ఎంతో సముచితమైనది ఈ విధంగా నగరంలో ఉద్యోగ అవకాశాల హెచ్చుచేయవచ్చును

### భారతదేశపు రెండవ రాజధాని

హైద్రాబాద్‌లో రాష్ట్రపతి నిలయాన్ని ఏర్పరచబడుట ప్రధానమైన విషయము దీని ప్రాధాన్యమును హైద్రాబాద్ ప్రజలుసరిగాగ్రహించినటులలేదు ఉజ్జ్వలమైన భవిష్యత్తుగల పెద్ద దేశము మనది రాష్ట్రపతి నిలయస్థాపనే హైద్రాబాద్ భారత దేశ ఉపరాజధాని అగుటకు నాంది అని ఎందుకు తలంపరాదు ఇది ఊహాగానముగా కొందరు తలంపవచ్చును కాని ఇదే నేడుకాకున్నా కొన్నాళ్లకు వాస్తవము కాగలదు హైద్రాబాద్ క్రమంగా ఇట్టి పరిమాణాన్ని పొంది తన భవిష్యత్‌ను ఉజ్జ్వలం చేసుకొనవలసి ఉన్నది ఈ కారణములవల్ల విశాలాంధ్ర కు రాజధాని కానుతమాత్రాన హైద్రాబాద్ నగర భవిష్యత్తు కొరవడదని గ్రహింపవలెను

విశాలాంధ్రకై చేయబడిన పై మూడు ప్రధాన వాదనల చర్చించిన పిమ్మట ఎస్ ఆర్ సి పేర్కొన్న మిగతా చిల్లర అంశములగమనిద్దాం ముప్పది రెండు మిలియన్లజనాభాతో తగు సహజ సంపదలు గనులు విలువయిన ముడిసరుకులుగల రాష్ట్రం బాగా అభివృద్ధి చెందగలదని కమిషన్ సూచించినది ఈ ప్రాంత అభివృద్ధికై విశాలమైన రాష్ట్రమే ఉండవలసిన అవసరంలేదని చిన్న ప్రమాణపు రాష్ట్రాలే త్వరితగతిన అభివృద్ధిని పూరించుకొనుటకు పరిపాలనా పటిష్ఠత సమర్థతలకు అవసరమని ఇంతకు క్రితం నేను వివరించి ఉన్నాను విశాలమైన రాష్ట్రంవల్ల కలుగదుష్ఫలితాలు ఏమిటో మరికొన్నింటిని పేర్కొంటాను ప్రథమ పంచవర్ష ప్రణాళిక వ్యయాన్ని పరిశీలించిన పెద్ద రాష్ట్రాలు కాని వైశాల్యం ప్రమాణాన్నిబట్టి చిన్నరాష్ట్రాలకన్నా కేంద్రంనుండి ఆర్థిక సహాయాన్ని ఎంత ఎక్కువగా గ్రహింపగలిగినవో గమనించిన పరిస్థితి ఇంకా బాగా అవగాహన కాగలదు పెద్ద రాష్ట్రాలకు వాటి నిష్పత్తినిబట్టిఅధిక మొత్తాలు లభింపలేదు అన్నిటికన్నా పెద్దదయిన రాష్ట్రంయ పి ఈ విషయమై తనకు అన్యాయం జరుగుతున్నదని గోలచేస్తూనేఉన్నది దీనికి రెండవ పంచవర్ష ప్రణాళిక క్రిందగూడా తగు మొత్తాలు కేటాయింపబడటంలేదని చెప్పబడుచున్నది

నదీ జలాలగూర్చి ఈ వరకేచర్చించాము ఇక గనులు విలువయిన ముడి సరుకుల విషయంలో తెలంగాణదే అగ్రతాంబూలం ఇటీవలి సర్వేవల్ల తెలంగాణలో మూడు వేల చదరపు మైళ్ళ బొగ్గుగనులు ఉన్నవని తెల్లడి అయినది. సహజసంపదలకుగూడా ఈ ప్రాంతము నందు కొదువలేదు కావున ప్రత్యేక అస్థిత్వాన్ని కలిగిఉండటంవల్లనే తెలంగాణా బాగా అభివృద్ధి చెందగలదు పెద్ద రాష్ట్రములో మనది దోషం కాకన్నా నష్టాలు కలుగగల అవకాశాలుంటాయి ఈ సందర్భంలో ఒక ఉదాహరణ చాలును ఎరువుల ఉత్పత్తికి బొగ్గు ముడిసరుకులలో ఒకటి కొత్తగూడెంవద్ద బొగ్గుపుష్కలంగా లభింపగలదు కావునఅక్కడ ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పరచబడవలెనని తలచాం ఇందుకు మారుగా ఆంధ్ర ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ బెజవాడలో ఏర్పరచబడవలెనని కేంద్ర ప్రభుత్వంపై తగుఒత్తిడిని వేసినది బొగ్గు ఆంధ్రలో లేకన్నా సింగరేణి నుండి వారు బెజవాడకు బొగ్గును ఎరువుల ఫ్యాక్టరీకై తీసుకొన్న సంసిద్ధపడుతున్నారు కాని ఇక్కడ ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఇచ్ఛగింపలేదు

ఎస్ ఆర్ సి తననివేదిక పేరా 373 పేరాగ్రాఫ్‌లో ఆహార కొరతవల్ల తెలంగాణ ఇంతకు క్రితం కాటకాల అనుభవించవలసి వచ్చినదని తెలిపినది అందువల్ల ఆహార విషయంగా మిగులు ప్రాంతమైన ఆంధ్రలో తెలంగాణా చేరడం లాభదాయకమని ఒక సూచన కాని వాస్తవంలో ఈ విషయం సరికాదు హైద్రాబాద్ రాష్ట్రం సామూదాయకంగా ఆహార విషయంలో కొరత ప్రాంతం కావచ్చు కాని తెలంగాణాకాదు హైద్రాబాద్‌నుండివిడిపోయే మరట్వాడా కర్నాటక జిల్లాలే కొరత ప్రాంతాలు గడచిన కొన్ని సంవత్సరాలలో గ్రామాలయందు కుంటలు చెర్వులు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయబడటంవల్ల తెలంగాణాలో నీటి పారుదల వ్యవసాయం 1620 వేల ఎకరాలకుహెచ్చినది ఇంకా మున్ముందు అమలులోకి వచ్చే ప్రాజెక్టులు పరిస్థితుల మరింత అభివృద్ధి పరచగలవనుట స్పష్టం ఇప్పుడు తెలంగాణా ఆహార విషయంగా మిగులు ప్రాంతమే ఇతర ప్రాంతాలకు ఆహార ధాన్యాలు ఎగుమతి చేసే స్థితిలో ఉన్నది అదికాక ఒక మిగులు ప్రాంతం తన ఆహార అవసరముల ఎరిసర రాష్ట్రాలనుండి తీర్చుకొనరాదనేనిర్బంధం ఏమీలేదు ఆహార విషయంగా భారత దేశంలో స్వయం పోషకమైన రాష్ట్రాలు ఎన్నిఉన్నాయి దేశంలో మిగులు ప్రాంతాలనుండి కొరత ప్రాంతాలకు ధాన్యం రవాణా జరుగుతూనే ఉండగలదు కొన్ని విషయాలలో ఒక రాష్ట్రం కొరతగాఉంటే మరి కొన్నింట ఇంకొకటి కొరతగాఉండగలదు రాష్ట్రాలన్నీ ఈ విధంగా పరస్పర ఆధారములే

ఎస్ ఆర్ సి చూపిన మరొక అంశం ఆంధ్రకు బొగ్గులేదు కావున సింగరేణినుండి ఆంధ్రకు తనతన అవసరముల తీర్చుకొనవలెననునది ఆంధ్రలో సింగరేణి లేనంత మాత్రాన దాని బొగ్గు అవసరాలు ఇప్పుడు మాత్రం పూర్తికావడంలేదా? బొగ్గు పూర్వంవలెనే సింగరేణినుండి సరఫరా చేసుకొనవచ్చును ఇందువల్ల కలుగుతున్న ఇబ్బందులు ఇప్పుడు ఏమీలేవు ముందుగూడాఉండబోవు అందువల్ల ఈ వాదన చర్చకు తట్టుకొనునది కాదు

### ఒక రాష్ట్రం - ఒక భాష

భాషారాష్ట్రాల ఉద్యమ ప్రారంభంలో ఆంధ్ర తెలంగాణా ప్రజలంతా విశాలాంధ్రను కోరిఉండవచ్చును దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తర్వాతను ఎస్ ఆర్ సి సిఫారసుల దృష్ట్యాను ఒక్క భాషావిషయకంగానే ఆలోచించడం సరికాదని, ఆర్థిక, పరిపాలనా తదితరపెక్కు అంశాల దృష్టిలోనికి తీసుకొనవలసి ఉన్నదని ప్రజలు గ్రహింపగలిగారు ఉద్రేకంతో ఆలోచింపవలసినరోజులు పోయినవి తెలంగాణా రాష్ట్రం ఈ కారణముల దృష్ట్యానే ప్రజలచేకోరబడుచున్నది భాషావిషయకంగా ఆలోచించినను ఒక భాషకు ఒకే రాష్ట్రం ఉండాలని ఏమీలేదు ఒక రాష్ట్రానికి ఒకేభాషఉండటం సరియైనది ఒకరాష్ట్రానికి ఒక భాష అనునది, భాషారాష్ట్రాల ఉద్యమం నుండి వెలువడిన అభివృద్ధికరమైన అభ్యుదయ వాదన-దేశంలో హిందీ మాట్లాడేవారి సంఖ్య అధికం వారి ప్రాంతాలనన్నిటి నిఒకేరాష్ట్రంగా చేయడం ఎంతవరకు వాంఛనీయం ఇటులచేసిన కొన్నిరాష్ట్రాలు అతి పెద్దవిగా కొన్ని బొత్తిగా చిన్నవిగా ఉంటవి ఇదికాక సంఖ్యావిషయకంగా ఆలోచించిన ఒకేరాష్ట్రం కన్నా రెండురాష్ట్రాల తెలుగువారుకలిగి ఉండటం గర్వింపదగిన విషయంకాగలదు అందువల్ల ఒకే భాషకు ఒకేరాష్ట్రం అనేవాదనలో అర్థంలేదు ఇది ఉద్రేకజనితమైన వాదన హిందీమాట్లాడే ప్రజలు 4 రాష్ట్రాలలో ఉన్నంత మాత్రాన వారి అభివృద్ధికి కలుగుతున్న నష్టమేమిటి? హిందీతర్వాత దేశంలో తెలుగుప్రజల సంఖ్యయే అధికము వీరు గూడా ఒకటి కాక రెండు రాష్ట్రాలు ఏర్పరచుకొనవచ్చును అందువల్ల ఒక రాష్ట్రానికి ఒకభాష ఆదర్శనుగాని ఒక భాషకు ఒక రాష్ట్రంకాదు తెలంగాణా రాష్ట్రము ఎర్పాటుతో ఈ అభ్యుదయ వాదన గుర్తింపబడినటులకాగలదు ఈపై అన్ని అంశాల దృష్ట్యా తెలంగాణా రాష్ట్రం నిర్మాణం అన్నివిధాల సమర్థనీయం

అనువాదం - 'సి హెచ్'

## "అసలు రాష్ట్రాలేవద్దు"

శ్రీ పి. కోదండరావుగారి వాదం

మైసూరు, నవం 12

అసలు రాష్ట్రాలన్నింటిని రద్దుచేసి దేశమంతటికీ ఒకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం మంచిదని సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీసభ్యుడు శ్రీ పి కోదండరావు నిన్న ఇక్కడ రోటరీక్లబ్‌లో రాష్ట్రాల పునర్విభజనను గూర్చి మాట్లాడుతూ అన్నారు

ఇండియాలో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన కావించడం అనవసరమూ, ప్రమాదకరమూ అని శ్రీ కోదండ రావుగారు అభిప్రాయాన్ని వెల్లడించారు

(యు పి ఐ)

## మదిరలో యువజన కాంగ్రెస్ సంఘాలు

ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెస్ కన్వీనర్ ప్రకటన

ఖమ్మం, నవం 12

ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెస్ కన్వీనరు శ్రీ శీలం సిద్దారెడ్డి యిట్లు ప్రకటిస్తున్నారు

'ఈమధ్యమధిరలోమధిరతాలూకా మధిర పట్టణ యువజన కాంగ్రెస్ సంఘాలు నెలకొల్పబ ఎన్నోమార్లు జరిగి అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గములు ఎన్నుకోబడినట్టు పత్రికలలో ప్రకటించబడిన వార్త నాదృష్టికి తేబడినది హైద్రాబాద్ ప్రదేశ్ ఆస్వర్యంలో పనిచేస్తున్న ప్రదేశ్ యువజన కాంగ్రెస్‌ఖమ్మం జిల్లా శాఖలో మధిరలో నెలకొల్పబడిన యీ సంఘాలకు ఏమి సంబంధములేదు ఈ సంఘాలు ప్రదేశ్ యువజన కాంగ్రెస్‌తోకాని, జిల్లా యువజన కాంగ్రెస్‌తోకాని సంప్రదించి నెలకొల్పబడినవికావు

ప్రదేశ్ యువజన కాంగ్రెస్ నిబంధనల ప్రకారం జిల్లాతాలూకా పట్టణ యువజన కాంగ్రెస్ కమిటీలకు కార్యదర్శులుండరు కన్వీనర్లు మాత్రమే వుంటారు కాబట్టి మధిర తాలూకా పట్టణ యువజన కాంగ్రెస్ సంఘాల పేరుతో నెలకొల్పబడినట్లు చెప్పబడుతున్న వీటికి ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌తోగాని, జిల్లా యువజన కాంగ్రెస్‌తోకాని మధిర తాలూకా కాంగ్రెస్ కమిటీతోగాని యేమీ సంబంధములేదు

కాబట్టి కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, యువజనకాంగ్రెస్ అభిమానులు యీవిషయమును గుర్తించాలని ప్రార్థన'


భారతప్రభుత్వ ఆహార & వ్యవసాయ మంత్రిత్వము

హైద్రాబాదు, మధ్యప్రదేశ్, ఆంధ్రరాష్ట్రములలోని సెంట్రల్ రిజర్వు డిపోల నుండి బియ్యము/ధాన్యము అమ్ముటకు టెండర్లు కోరబడుచున్నవి మరియు టెండర్లు నిర్ణీతఫారములమీద 1955 నవంబరు 17 వ తేదీకి రీజనల్ డైరెక్టర్ (ఆహార) సెంట్రల్ రీజన్, "గ్రేట్ వెస్ట్రన్" సైఫాబాదు హైద్రాబాదునకు అందజేయవలెను నిర్ణీతఫారములు రు 2/- లు (వాపసు ఇవ్వబడవు) చెల్లించిన పై కార్యాలయము నుండి మరియు డిప్యూటి డైరెక్టర్లు సెంట్రల్ స్టోరేజి డిపోలు నాగపూర్ మరియు విజయవాడలనుండి పొందవచ్చును సగభాగములకు వచ్చు టెండర్లు అంగీకరించబడవు ఏ ధాన్యముకొఱకు టెండరు గుర్తింపబడినదో దానినే ఇవ్వబడును మార్పులు చెల్లనేరవు ధరావతు పైకము ముందుగా డిపాజిట్ చేయవలెను స్టాకు వివరములు ఈ క్రింద చూపబడినవి (అన్ని అంకెలు మణుగులలో)

హైద్రాబాదురాష్ట్రము -రాయ్‌పూర్ 10042, పాహాబాదు 11334, ఖమ్మంమెట్ 7500, వైర 10730, భోన్‌గిర్ 17235, బిదర్ 10891, గుల్బర్గా 12086, చిత్రాపూర్, 2666 యాదగిరి 3766, నిజామాబాదు, 18634, కొత్తగూడెం 1389, తాండూర్ 5979, ఆలేర్ 7323, వరంగల్ 8451, ఆంధ్ర రాష్ట్రము - యెలమంచిలి 1067, అనకాపల్లి 109, బొబ్బిలి 8027, మచిలీపట్నం 1787, చీపుర్‌పల్లి 3487, కాకినాడ, 12700, పిఠాపురం 7314, గుంతకల్ 5637, మధ్యప్రదేశ్ రాష్ట్రము రాయ్‌పూర్ 4879, జైరాంనగర్ 13015, సైల 4971, రాయ్‌పూర్ 2846, ఎరోర 20298, ఖంతరి 1510, ఖార్సియ 14526, కటంగి 8557, కురుద్ 11308, అమ్‌రావతి 16746, భట్‌పార 3357, అరంగ్ 2009, కర్‌గిరోడ్ 1[illegible]5, [illegible] 272, చిల్ల 2110, బిలాసపూర్ 4533 సక్ 683, సాగర్ 236

Ac-504 (13)

డాక్టర్ యస్ యం లుఖ్మాన్

హైద్రాబాదు రాష్ట్ర గౌరవ కుటుంబీకులు మరియు హైద్రాబాదు పట్టణ గౌరవ మహిళల యొక్క

సమూహము

ఇపుడు కూ వైపు ఆకర్షింపబడుచున్నది ఎందుకన వీరికి రెండియు మా మూడవ షోరూం

జనతా ఆప్టిషియన్స్

లో అన్ని సౌకర్యములు సమకూర్చబడినవి

ఇవి రాష్ట్రపు ఏ కంటిఅద్దము నిపుణులు సమకూర్చజాలవు రోడ్డు జనసంకీర్ణతలేక ప్రశాంత ప్రదేశములో కూర్చొని తరు కంన్ల పరీక్షల ఉ॥ 10 నుండి 1 గం॥ వరకు మరియు సా॥ 3 నుండి 8 గం॥ వరకు,

రాష్ట్రపు పురాతన కంటివైద్య, నిపుణులగు,

డాక్టర్

ఎస్. ఎం. లుఖ్మాన్

గారితో సంప్రదించండి

మేనేజర్ షోరూం, కాచిగూడా న్యూ పరాంతపిహార్ లాజ్ (హోటలు మరియు నివాస స్థలము) ఎదుట సుందరీకరణ బ్లాక్ లైన్ బర్మాషెల్ పెట్రోలు పంపు ఎదుట, నిజాంపాహీరోడ్ (బ్ద)

టెలిఫోన్ నెం 5277.

హెచ్చరిక - మా ప్రఖ్యాతిని ఉతగా గొని లాభపడుటకు మా ప్రాంతాన ఆ నేకులు కొత్త షోరూంలు నెలకొల్పి వారు కావున మా షోరూంలో ప్రవేశించినపుడు బోర్డుపై డా॥ లుఖ్మాన్ గారిపేరు తప్పక చదువుకొనుడు మోసపోవలకు

# వారఫలాలు

శ్రీమువాచార్య

రఘునాథ చక్రవర్తి

13 11 -1955 ఆదివారమునుండి 19 11-55 శనివారమువరకు

క్రోధనాది - వృషభము లోకేతువు సింహములలో గురుడు. కన్యలో 13 వరకు కుజుడు తులలో బుధుడు 1, వరకువలె 18 నుండి కుజుడు వృశ్చిక ములోనుండి శుక్ర, రాహువులు 10నుండి రవి తులా, వృశ్చిక, ధను, మకరము లలో చంద్రుడునూ సంచరించెదరు

మేషం -

అశ్విని, భరణి, కృత్తిక 1 పా

ఈ వారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమగుచుండి ఆరోగ్యము బాగుండును పొరబాటు దానివల్ల భీతి వ్యసనము, ప్రయాణము, ఇష్టము సంప్రాప్తమగును అయినా సంపత్తివైమైన కాలము 18 వరకు లాభదాయకముగా ఉండుచు 18 నుండి కలహాగమనము 13,14 తేదీలు నుండిని అశ్విని- వాటాది చిత్ర చిత్రితములకుగా ప్రీతి 13 బంధువర్గము విరోధస్తు సంపర్కము భరణి యత్నిక్షేత్ర కార్యక్షేత్రము 7 బంధువర్గము శుభవార్తాప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి దంపతులకు సన్నిహిత- 14 వరకు ఆగారణముగా కర్తవ్యము 15 నుండి మిత్రజనులతో కార్యసాధనము 13 ఇష్టమిత్రగోష్ఠి ఆకాలభోజనము 17 బంధువర్గము మూరవార్తాప్రసరణ 18 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవల్లాపము

వృషభం -

కృత్తి 2,3,4 పా,

రోహిణి మృగశిర 1,2 పా,

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమగుచుండి ధనవ్యయం, కలహములు క్లేశము, భయాందోళనలు ఉంటవి అయినా విపరీతసౌఖ్యములు కొంటాం 10 వరకు శత్రుబాధలు 17 నుండి ఆనారోగ్యము 18 వరకు మోసపోవుటలు 18 నుండి లాభప్రదమైన కాలము- 15,16 తేదీలు నుండిని రోగాలు 14 - వరకు పొద్దిగా అప్రయత్న ధనలాభము, 15 నుండి నూతన స్త్రీసంగమము 13 బంధువర్గము ధనవ్యయపరులుగా ఆరోపణ 18 బంధువర్గము శుభవార్తలు మనసు ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము వృశ్చి- 14 వరకు మనస్సుపరిత్యాగము 15 నుండి మనోవ్యాకులత్వము 11 ఇష్టమిత్రగోష్ఠి కామదిన 18 బంధువర్గము ఉద్యోగప్రయత్నము 19 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవిహారము

మిథునం -

మృగశిర 3,4 పా,

ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా

ఈ వారము ధనవ్యయముతో ప్రారంభమయి వ్యయముతో అంతమగుచుండి క్లేశము ద్విగుణీకృతముగా ఉంటుంది దరిద్రదశ అనుభవించుట, ఆపద పాలవుటము ఉండగలదు అయినా సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది 10 వరకు చిత్తచాంచల్యము 10 నుండి శత్రుబాధలు 18 వరకు శత్రుభీతి 18 నుండి కుటిలతంత్రములు పన్నుట ఉండగలదు 17 18 తేదీలు నుండిని ఆర్ద్ర- 14 వరకు వాగ్వివాదం 15 నుండి అకారణముగా శత్రుత్వము 14 లుఘుకర్మము స్వకార్యాపహరణ 19 లుఘుకర్మము అప్యస్థానవాసము ఇష్టమిత్రగోష్ఠి వికోపక్రీడాంతి పునర్వసు- దేవతాభక్తి 15 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము 11 బంధువర్గము ధనవ్యయము

కర్కాటకము -

పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభమయి లాభముతో అంతమగుచుండి లాభప్రదమగు కాలము, సుఖము స్వస్థతతో ఉండుచు శుభవార్తలు కొనసాగుచుండి కీడులవలె పీడలుండుచుండి 13 వరకు లోపదృష్టిలో తేడాలుండును 17 నుండి చిత్తచాంచల్యము 18 వరకు ద్విగుణీకృతమయిలాభము 18 నుండి శత్రుభీతి ఉండుచు 8 19 తేదీలనుండిని పుష్యమి- 14 వరకు దేవతాదర్శనము 15 నుండి స్వల్పకుయుక్త దేవతాదర్శన 15 బంధువర్గము అధిపత్యము ఆశ్లేష 14 వరకు ప్రియతీర్థగమనము 15 నుండి గుప్తవార్తాప్రసరణము 16 ఇష్టమిత్రగోష్ఠి, లక్ష్యము

సింహం -

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా

ఈ వారం లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమగుచుండి. శుభప్రదమగుచుండు కాని ఆరోగ్యము బాగుండక కలహము హాని, త్రిపుట ఉండగలవు వ్యయభూతి 10 వరకు సంపత్పోగము 16 నుండి రోగప్రాప్తితో తేడాలుండును 18 నుండి లాభసూచనలు ఉండవి 13, 4 తేదీలనుండిని మఘ- నూతనస్త్రీసంపర్కము ఇష్టమిత్రగోష్ఠి పుబ్బ- 14 వరకు రాజకీయగోష్ఠి 15 నుండి అకస్మాత్తుగా రాజదండనము 17 బంధువర్గము పర్యటనాగమనము ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. ఉత్తర- 14 వరకు తిలపరిణామము 15 నుండి శుభప్రదమగు కార్యసాధనము 3 ఇష్టమిత్రగోష్ఠిలో కార్యప్రయత్నము 17 బంధువర్గం ఉత్కృష్టతో కార్యసాధ్యము 13 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

కన్య -

ఉత్తర 2,3,4 పా,

హస్త, చిత్త 1,2 పా

ఈ వారము వ్యయముతో ప్రారంభమయి వ్యయముతో అంతమగుచుండి సంపద్యోగం అవిచ్ఛిన్నంగా ఉండుచు సుఖము ద్విగుణీకృతంగా ఉండుచు, ధనలాభం ఎదురెక్కువగా ఉండుచు కాని కలహం, క్షుభము సంప్రాప్తమగును, 10 వరకు భయము 10 నుండి ద్విగుణీకృతసంపద 8 వరకు భీతి 18 నుండి వ్యయము 15 10 తేదీలు నుండిని హస్త- 4 వరకు ఆత్మబంధువిరోధము 15 నుండి ఇష్టబంధుమిత్రసమాగమము 13 బంధువర్గము ధనవిరోధి, 18 బంధువర్గము సంచారం ఇష్టమిత్రగోష్ఠి విద్యావిలాస చిత్త 14 వరకు క్రయవిక్రయము 15 నుండి లాభయుక్త దివ్యనవ్యయము 14 ఇష్టమిత్రగోష్ఠి సామాన్యకార్యదర్శనం 18 బంధువర్గము క్రయవిక్రయము కలుగుట 9 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము

తుల -

చిత్త 1,4 పా, స్వాతి, విశాఖ 1 2 3 పా

ఈ వారం శుభతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమగుచుండి లాభప్రదమయిన కాలము అదృష్టలక్షణము నున్నవి కాని దుర్బాధపరిస్థితి సత్యాపేక్షయు కలహం ద్విగుణీకృతమై యుండగలదు 1 వరకు చలనము 1 నుండి భీతి 18,19 తేదీలనుండిని స్వాతి 14 వరకు ధనవిషయమునుప్రయత్నం 15 నుండి కార్యాప్తిగా వ్యయము 14 బంధువర్గం రాజకీయసమాగమము 19 బంధువర్గం సంగీతవిలాసము ఇష్టమిత్రగోష్ఠి కేళీగోల్పము విశాఖ- 14 వరకు యాత్రాప్రయాణము 15 నుండి విరక్తవృత్తి 1 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహం 11 బంధువర్గము మతిచురుకు

వృశ్చికం -

విశాఖ 4 పా పాదము,

అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారం వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమగుచుండి ధనవ్యయము, ఆపద భయాందోళనలు ఉండుచు ఆరోగ్యము బాగుండక ఆరోగ్యమొకవంక ఉండుచు. 16 వరకు వ్యయం 16 నుండి స్థానచలన సూచనలున్నవి 18 వరకు కార్యజయం 18 నుండి సంతోషము 15,11 తేదీలనుండిని అనూరాధ 14 వరకు యత్నిక్షేత్ర కార్యవక్షత్వం 15 నుండి రాజకీయాపత్తి వ్యయపరుచుచే ధనవ్యయము 15 బంధువర్గం కృషివిషయము ఆరోపణ జ్యేష్ఠ- 14 వరకు మనస్సంతోషము 15 నుండి చిత్తవిభ్రాంతి 11 ఇష్టమిత్రగోష్ఠి మనోవైక్లవ్యము

ధనుస్సు -

మూల పూర్వాషాఢ,

ఉత్తరాషాఢ 1 పా

ఈ వారం ప్రమాదంతో ప్రారంభమయి వ్యయంతో అంతమగుచుండి విశ్వస్థయోగము కొనసాగుచుండి సంతోషము ఇనుమడించి యుండుచుండి సంతానశ్రేయస్సు ఒకవంకయుండుచుండి కాని హాని, శోకము ఉండుచుండి 11వరకు ఆరోగ్యము బాగుండుచుండి 1 నుండి వ్యయం మోసపోవుచుండి. 18 వరకు సంతానము 18 నుండి కార్యజయం 15,19 తేదీలనుండిని మూల కల్యాణాది విశేషసంపర్కము 16 బంధువర్గము పుత్రకార్యప్రసరణం పూర్వాషాఢ 14 వరకు పాంకార్యప్రయత్నము 15 నుండి పుణ్యకార్యములు చేయుట 17 బంధువర్గం సంఘలోగౌరవము ఇష్టమిత్రగోష్ఠి ఇరువురలకు ప్రయత్నం ఉత్తరాషాఢ 14 వరకు నీచజనసహవాసము 15 నుండి బంధువర్గం 13 ఇష్టమిత్రగోష్ఠి అన్యవరోయోగోష్ఠి 17 బంధువర్గం శ్వేతవస్త్రలాభము 18 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము

మకరం -

ఉత్తరాషాఢ 2,3,4 పా,

శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

ఈ వారం లాభంతో ప్రారంభమయి నష్టాలతో అంతమగుచుండి లాభం ద్విగుణీకృతంగా ఉండుచుండి సంతోషంఅవిచ్ఛిన్నంగా ఉండుచుండి శత్రువులు నశింపుచుండుతారు కాని హాని, క్లేశము సంభవించగలవు 1 వరకు కార్యజయము 1 నుండి ఆరోగ్యం బాగుండుచుండి 18 వరకు వ్యయం 18 నుండి ధనలాభము సంప్రాప్తమగుచుండి 13 14 తేదీలనుండిని శ్రవణం 14 వరకు స్వస్త్రీ సౌఖ్యహాని 15 నుండి నూతనస్త్రీసంగమము 13 బంధువర్గం మూరవార్తాప్రసరణము 13 బంధువర్గం నీటికనుబంధం దినవస్తులాభం ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము ధనిష్ఠ- 14 వరకు యిత్తిలించిన కార్యసంగం 15 నుండి ప్రయత్నంతో కార్యసాధనం 11 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకం 8 బంధువర్గం నాట్యదర్శనం 19 ఇష్టమిత్రగోష్ఠి కేళీలాలసము

కుంభం -

ధనిష్ఠ 3,4 పా,

శతభిషం, పూర్వాభాద్ర 1 2,3 పా.

ఈ వారం వ్యయకులత్వంతో ప్రారంభమయి వ్యయముతో అంతమగుచుండి ఎదుటపట్టిన విరోధం ఎదురవుటం, హాని, అపకీర్తి సంప్రాప్తమగుటం కార్యవిఘ్నాలు సంభవించ లవు ఆస్థిలాభం ఆరోగ్యం మందిగాఉండుచుండి 16 వరకు దరిద్రదశ 16 నుండి కార్యజయం 18 వరకు భీతి 18 నుండి వ్యయం 15,13 తేదీలనుండిని శతభిషం- 14 వరకు దుష్టవార్తాప్రసరణం 15 నుండి పోరభయం 14 బంధువర్గము పుణ్యకార్యాచరణ 19 బంధువర్గము నవీనకార్యప్రయత్నము ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ పూర్వాభాద్ర- 14 వరకు సుష్టాన్నభోజనం 15 నుండి మిశ్రాన్నభోజనం. 15 ఇష్టమిత్రగోష్ఠి నవీనవస్త్రధారణ 19 బంధువర్గం మూరసోల్లాసము

మీనం -

పూర్వాభాద్ర 4 పా,

ఉత్తరాభాద్ర, రేవతి

ఈ వారము వ్యయంతో ప్రారంభమయి ప్రమోదంతో అంతమగుచుండి సుఖమొకవంక దుఃఖమొకవంక సంతోషమొకవంక సంతాపమొకవంక స్త్రీలాభమొకవంక కుటుంబీడబకవంక ఉండుచు 13 వరకు ఆనారోగ్యము 16 నుండి దరిద్రదశ 18 వరకు కలహము 18 నుండిభీతి సంప్రాప్తమగుచు తేదీ 18,19 తేదీలనుండిని ఉత్తరాభాద్ర 14 వరకు స్త్రీ శయ్యాసౌఖ్యము 15 నుండి కుటుంబబీడ 15 బంధువర్గం అన్యకులజులతో పరిచయము. రేవతి- 14 వరకు వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభం 15 వైద్యజ్యోతిష క్రయవిక్రయ మూలక ధనలాభము 16 ఇష్టమిత్రగోష్ఠి అపియవార్తాప్రసరణ.

—

సంస్కృత భాషాప్రచారిణీ పరీక్షల నిమిత్తం సాయంకాలం తరగతులు వివేకవర్ధనీ పాఠశాలలో నవంబర్ 15 నుండి ప్రారంభమగుతాయి

## డాక్టర్ పి. రాంరెడ్డి

ఎం బి ఎఫ్, ఆర్ సి ఎస్ (లండన్)

వీరు ఫిస్టు, కాడియో వాస్క్యులర్ జెనోఫోబియా థైరాయిడ్ సర్జరీలో నిపుణులు జనరల్, జెనిటో యూరినరీ సర్జికల్ అనుభవము బాగుగా గడించినారు నల్గొండజిల్లా భువనగిరి తాలూకా అనాజ్‌పూర్ వీరి స్వగ్రామం హైస్కూలు తరగతులు నుండి ఎం బి బి ఎస్ వరకు హైద్రాబాద్‌నందే విద్యాభ్యాసము కావించి ప్రత్యేక విద్యకై విదేశాలకు వెళ్ళి నిపుణతగాంచి ఇటీవలనే వీరు తిరిగి వచ్చారు

## వికారాబాదు తాలూకా

### కాంగ్రెసు తీర్మానం

వికారాబాద్, నవం 8

అక్టోబర్ 25 న తేదీన వికారాబాద్ తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో దిగువ తీర్మానము ఆమోదింపబడెను

1 ఎస్ ఆర్ సి రిపోర్టుపై తాలూకా కార్యవర్గమువారు చర్చించి దాని ఆమోదించుచు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రనిర్మాణ తీర్మానానికి

2 వికారాబాద్ తాలూకాను పట్లా తాలూకాలు అనగా ఇతరజిల్లాలోనున్న కొడంగల్, తాండూర్, జహీరాబాద్, పరిగి, పరిగి, మరియు చించోలి, సేడం, యాద్గిరి తాలూకాలోనున్న తెలుగు గ్రామాలను చేర్చి నూతనతాలూకాలు ఏర్పాటు చేసి మొత్తం 7 తాలూకాలనుకలిపి ఎకారాబాద్ జిల్లాగా నిర్ణయించుటకు కోరబడెను


మా అభిమానులందరికి

దీపావళి అభినందనలు

హేమన్ గుప్తా వారి

"ఫైరీ"

తా॥ గీతాబాలి, దేవ్ ఆనంద్, రాంసింగ్, గులాబ్, సంగీతము హేమంత్‌కుమార్

విడుదల కొరకు వేచియుండుడు

రాయల్ క్రిష్ణా ???

హైద్రాబాదు హైద్రాబాదు సికింద్రాబాదు

(Screen) సిల్వర్ స్క్రీన్ రిలీజ్


## హైద్రాబాదు పురపాలకసంఘ కార్యాలయము

1) నవంబర్ 1955 నుండి సాయంత్రం 5 గంటలకు కౌన్సిల్ హాలులో జరుగు సమావేశంలో ఈ క్రింది విషయములు కూడ ఆలోచింపబడును

1) స్థాయిసంఘ తీర్మానము - భారతదేశ అధ్యక్షుల ఆగమన సందర్భములో పూర్తి చేయబడిన పనులనుగురించి

11 లైసెన్సులు, మార్కెట్లు, పశువధశాలల కమిటీ తీర్మానము గుడ్డకబజారులోని లైసెన్సు పొందని ట్రాలీల రిజిస్ట్రేషన్ విషయమై పురపాలకసంఘ కార్యాలయపు నివేదికనుగురించి

వేణుచంద్

కార్యదర్శి

హైద్రాబాద్ పురపాలకసంఘము


నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతి ఆటకు అపరిమితమైన ఆహ్వానము.




సాగర్ హయిద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

ఆటలు, సమయములు 2-30, 6-0, 9-30 గం॥

మార్కండేయ వరంగల్ — పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

నాగేశ్వర్ కొత్తగూడెం — రోజ్ కరీంనగర్

నవాబ్ ఖమ్మంమెట్ — హనుమాన్ మహబూబునగర్.

క్రిష్ణా సూర్యాపేట

(Trupix) రాజశ్రీ పిక్చర్స్ విడుదల

మన జాతికి భారతదేశపు పిలిమిండస్ట్రీ కానుక

పాటలు, మరియు నృత్యములు ప్రతివారిని ఆకర్షించి ఆనంద పారవశ్యము చేయు అద్భుత గాథ

సిప్పి ఫిలిమ్స్ వారి "మేరీ డ్రైవ్"

తా॥ వీనారాయ్, అజిత్, మోహన, కె ఎన్ సింగ్, విజయలక్ష్మి, జానీవాల్కర్

ప్యాలెస్ హైద్రాబాదు. — కమల్ హైద్రాబాదు — మినర్వా సికింద్రాబాదు

ప్యాలెస్ నేడు 3 ఆటలు 3-0, 6-0, 9-30 గం॥ | కమల్ అండ్ మినర్వా నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

రేపటి నుండి — అశోక్ — ఫిరోజ్ మహల్ — రాజ్ మహల్

(Trupix) (ప్రకాష్ పిక్చర్స్ విడుదల) నిజామాబాదు — పర్భని — జాల్నా

8 వ సంయుక్త వారము.

ఇంపైన పాటలు, సొంపైన నృత్యములు

సుహృత్తు సందేశములు, సన్నివేశములతో

నిండిన గాథ

జంటనగరములలో ప్రతివారిని ఆకర్షించిన

అద్భుత చిత్రము

నేషనల్ ఆర్ట్సువారి

"జయ సింహ"

(తెలుగు)

తా॥ ఎం. జి. ఎస్. టి రామారావు, పద్మినీ హిమాలయ్ ఎస్ ఎ రంగారావు, రేలంగి

దర్శకత్వం యోగానంద.

చిత్ర సికింద్రాబాదు. — రహత్ మహల్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు 2-30, 6-0, 9-30 గం॥

చౌధరి వరంగల్. — హనుమాన్ రాయ్‌మార్

Trupix — చర్మియా రిలీజ్


Edited Printed Published by N Narotham Reddy M A at the Gokonda Press for Golconda Publications Ltd